విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | గురువారం 08-05-2025 | సంపుటి : 11 | సంచిక : 106 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# 'ఆపరేషన్ సిందూర్'కు అభినందనల వెల్లువ



పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారతదేశం మెరుపు దాడులు చేసింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు చేసింది. పాకిస్థాన్, పీఓకేలోని 9 ఉగ్ర స్థావరాలపై భారత బలగాలు దాడులు చేశాయి. 9 పాక్ ఉగ్రస్థావరాలను భారత బలగాలు ధ్వంసం చేశాయి. 4 జైషే మహ్మద్, 3 లష్కరే తొయిబా ఉగ్రస్థావరాలపై ఈ దాడులు జరిగాయి. రెండు హిజ్బుల్ ముజాహిద్దీన్ ఉగ్రస్థావరాలపై ఇండియన్ ఆర్మీ దాడులు చేశాయి. కోట్లీ, బహ్వాల్‌పూర్, మురిడ్కే, ముజఫరాబాద్‌లో దాడులు చేసింది. చాక్ అమ్రు, గుల్పూర్, భీంబర్, సియాల్‌కోట్‌పై దాడులు చేసింది.

**'ఆపరేషన్ సిందూర్'కు సీఎం చంద్రబాబు మద్దతు...**

'ఆపరేషన్ సిందూర్'కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 'ఆపరేషన్ సిందూర్'కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మద్దతు ప్రకటించారు. జైహింద్ అంటూ ఎక్స్‌లో ఏపీ సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు. జైహింద్.. జైహింద్‌కీ సేనా అని ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ తెలిపారు.

**కేంద్రమంత్రులు ఏమన్నారంటే...**

'భారత్ మాతాకీ జై' అంటూ ఎక్స్‌లో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. భారత్ మాతాకీ జై అంటూ కేంద్రమంత్రి పీయూష్ గోయల్ స్పందించారు. భారత్ మాతాకీ జై.. జైహింద్ అంటూ ఎక్స్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పోస్ట్ చేశారు. పాక్ మూల్యం చెల్లించుకోక తప్పదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. మేరా భారత్ మహాన్.. జైహింద్ అని బండి సంజయ్ ట్వీట్ చేశారు. జీరో టోలరెన్స్‌ఫర్ టెర్రరిజం భారత్ మాతాకీ జై అని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు మద్దతు పలికారు.

**ఆపరేషన్ సిందూర్ చరిత్రాత్మకం: రఘురామ కృష్ణరాజు**

ఆపరేషన్ సింధూర్ చరిత్రాత్మకమని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు తెలిపారు. ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసిన భారత సైన్యానికి, ప్రధానమంత్రి నరేంద్రమోదీకి రఘురామ కృష్ణరాజు అభినందనలు తెలిపారు.

**ఉగ్రవాదంపై భారత్ పోరాడాలి: సీపీఐ నారాయణ**

ఉగ్రవాద శిబిరాలపై దాడుల నేపథ్యంలో సీపీఐ సీనియర్ నేత నారాయణ స్పందించారు. ఉగ్రవాదంపై భారత్, పాకిస్తాన్ ఉమ్మడిగా పోరాడాలని అన్నారు. టెర్రరిజం వల్ల పాక్తిసాన్ కూడా అంతర్గతంగా నష్టపోతోందని చెప్పారు. టెర్రరిజంపై పోరాడాల్సిన బాధ్యత ఇండియాకు ఉందని తెలిపారు. అయితే పాకిస్తాన్‌తో యుద్ధం కంటే ఉగ్రవాదంపై యుద్ధం ముఖ్యమని అన్నారు. పాకిస్తాన్, ఇండియా మధ్య యుద్ధం వల్ల ఉగ్రవాదులు మరింత బలపడతారని నారాయణ చెప్పారు.

**పాక్ ఉగ్రవాదులకు భారత్ సైన్యం గట్టిగా బుద్ధి చెప్పింది: మంత్రి అనగాని**

పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులకు భారత్ సైన్యం గట్టిగా బుద్ధి చెప్పిందని ఏపీ రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని అన్నారు. ఉగ్రవాదులను ఎక్కడ ఉన్నా ఏరివేస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పిన మాటలు నిజమయ్యాయని చెప్పారు. 'మేరా భారత్ మహాన్... జైహింద్' అని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, డీజీపీలు, సీఎస్ లతో అమిత్ షా సమావేశం



కేంద్ర హోంమంత్రి అమిత్ షా సరిహద్దు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డీజీపీలు, ప్రధాన కార్యదర్శులతో కొద్దిసేపటిక్రితం సమావేశం నిర్వహించారు. ఢిల్లీలో జరిగిన ఈ సమావేశానికి జమ్మూ కాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, సిక్కిం, పశ్చిమ బెంగాల్, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్, జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఇలా ఉండగా, భారత ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. భవిష్యత్ లో తీసుకోబోతున్న చర్యలు, యుద్ధానికి సంబంధించిన కీలక సమాచారాన్ని ప్రధాని, రాష్ట్రపతికి వివరించినట్టు తెలుస్తోంది. ఇలా ఉండగా, రేపు మరోమారు అఖిలపక్షం భేటీ కాబోతోంది. యుద్ధం నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ గురించి, భవిష్యత్ లో తీసుకుంటున్న చర్యల గురించి ప్రభుత్వం విపక్షాలకు వివరించనుంది. ఆపరేషన్ సిందూర్ పై రేపు జరిగే అఖిలపక్ష సమావేశం చాలా కీలకం కానుంది. ఉదయం 11గం.లకు పార్లమెంటులో అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది కేంద్రం. ఈ భేటీలో ప్రధాని మోదీ కూడా పాల్గొనే అవకాశం కన్పిస్తోంది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వివరాలు వెల్లడించారు. పార్లమెంట్ కాంప్లెక్స్‌లోని పార్లమెంట్ లైబ్రరీ భవనంలో అఖిలపక్ష సమావేశం జరుగుతుంది. ఆపరేషన్ సిందూర్ వివరాలు.. భారత్ పాక్ సరిహద్దుల వద్ద ఉద్రిక్తతలు, సరిహద్దు భద్రత, సైనిక సన్నద్ధత తదితర విషయాలను అఖిలపక్ష నేతలకు కేంద్రం వివరించనుంది. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా భారత్.. పాకిస్థాన్ పై యుద్ధం చేస్తున్న నేపథ్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విదేశీ పర్యటనలు వాయిదా వేసుకున్నారు. క్రొయేషియా, నెదర్లాండ్స్, నార్వే దేశాల పర్యటనను వాయిదా వేసుకున్నారని ప్రభుత్వ సీనియర్ అధికారి తెలిపారు. ఇండియా, పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌పై దాడులు చేసిన కొన్ని గంటల తర్వాత ఈ ప్రకటన వచ్చింది.

# ఆయన ఉన్నంతవరకూ.. మన నేలపై గడ్డి మొక్క కూడా పీకలేరు..



పాకిస్థాన్ అండ చూసుకుని చెలరేగిపోతున్న ఉగ్రమూకలను మట్టుబెట్టడమే లక్ష్యంగా భారత సైన్యం తొలి అడుగేసింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా అర్ధరాత్రి వేళ దాయాది దేశంలోని 9 ఉగ్రస్థావరాలపై క్షిపణులతో విరుచుకుపడింది. 'ఆపరేషన్ సిందూర్' పేరిట నిర్వహించిన ఈ దాడులపై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేయడాన్ని హర్షిస్తూ ఎక్స్ వేదికగా 54 సెకన్ల వీడియోను ఆయన పోస్ట్ చేశారు. 100 పాకిస్థాన్‌లకు సమాధానం చెప్పే మిసైల్..ఏపీ మంత్రి నారా లోకేష్ 'ఆపరేషన్ సిందూర్'పై స్పందించారు. అమరావతి పునఃప్రారంభోత్సవం సందర్భంగా తన ప్రసంగంలోని కొన్ని మాటలు, నరేంద్ర మోదీ ప్రసంగం, భారత సైన్యం ఉగ్రవాదులపై చేసిన దాడులకు సంబంధించిన దృశ్యాలతో కూడిన 54 సెకన్ల నిడివి గల ఓ వీడియోను ఎక్స్ లో షేర్ చేశారు.'మన నేల పై మొలిచిన మొక్క కూడా పీకలేరు! వంద పాకిస్తాన్లకు సమాధానం చెప్పే మిస్సైల్ పేరు మోదీ' అని ట్యాగ్ చేశారు.

# సీఎస్, డీజీపీ, వివిధ శాఖలతో సీఎం చంద్రబాబు సమీక్ష



: ఆపరేషన్ సిందూర్ అనంతర పరిణామాలు, సివిల్ డిఫెన్స్ కార్యాచరణపై ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేడు రాజధాని అమరావతిలో సమీక్ష నిర్వహించారు. నేవీ, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ అధికారులతో బాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఈ సమావేశంలో పాల్గొన్నారు. 2. తీజూణడిజాస్టర్ మేనేజ్మెంట్, వైద్య ఆరోగ్య, పర్యాటక, దేవదాయ, రోడ్లు భవనాల శాఖ ఉన్నతాధికారులు కూడా సమావేశానికి హాజరయ్యారు. ఇక, ఆన్ లైన్ విధానంలో రివ్యూకు హాజరయ్యారు ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, రైల్వే, ఇండియన్ ఆర్మీ, నావీ, ఎయిర్ పోర్స్, సిఐఎస్ఎఫ్ అధికారులు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, సన్నద్ధతపై చర్చించారు. మాక్ డ్రిల్స్ నిర్వహణ, పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించడం పై ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఊహించని ఘటనలు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలను అప్రమత్తం చేయడం వంటి అంశాలపై ఈ సమావేశంలో సమీక్ష జరిపారు.

# మోదీ విదేశీ పర్యటనలు వాయిదా, రేపు అఖిలపక్షం



ఆపరేషన్ సిందూర్ లో భాగంగా భారత్.. పాకిస్థాన్ పై యుద్ధం చేస్తున్న నేపథ్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విదేశీ పర్యటనలు వాయిదా వేసుకున్నారు. క్రొయేషియా, నెదర్లాండ్స్, నార్వే దేశాల పర్యటనను వాయిదా వేసుకున్నారని ప్రభుత్వ సీనియర్ అధికారి తెలిపారు. ఇండియా, పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌పై దాడులు చేసిన కొన్ని గంటల తర్వాత ఈ ప్రకటన వచ్చింది.ఇలా ఉండగా, భారత ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. భవిష్యత్ లో తీసుకోబోతున్న చర్యలు, యుద్ధానిక సంబంధించిన కీలక సమాచారాన్ని ప్రధాని, రాష్ట్రపతికి వివరించినట్టు తెలుస్తోంది.

# లిక్కర్ స్కాం కేసులో జగన్ బ్యాచ్?కు హైకోర్టు నుంచి నిరాశ..


ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మరో షాక్ తగిలింది. తన సన్నిహితులైన కె. ధనుంజయ




రెడ్డి, పి.కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలు ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేయగా, హైకోర్టు కొట్టివేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో (2019-2024) ఏపీలో జరిగిన రూ.3,200 కోట్ల మద్యం కుంభకోణం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిది. ఈ కేసులో మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి భారీ ఎత్తున ముడుపులు వసూలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ముగ్గురూ కూడా..ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఈ కేసును విచారిస్తూ, రాజ్ కసిరెడ్డి ప్రధాన నిందితుడిగా (ఏ1) గుర్తించింది. అతను ప్రతి నెలా రూ.50-60 కోట్ల మేర ముడుపులు వసూలు చేసి, ఈ డబ్బును జగన్‌కు చేర్చినట్లు సిట్ దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ధనుంజయ రెడ్డి (ఏ31), కృష్ణమోహన్ రెడ్డి (ఏ32), బాలాజీ గోవిందప్ప (ఏ33)లను కూడా నిందితులుగా సిట్ చేర్చింది. ధనుంజయ రెడ్డి నాటి సీఎంఓ కార్యదర్శిగా, కృష్ణమోహన్ రెడ్డి జగన్ ఓఎస్‌డీగా, బాలాజీ గోవిందప్ప భారతి సిమెంట్స్ డైరెక్టర్‌గా, జగన్ సతీమణి భారతి తరఫున ఆర్థిక వ్యవహారాలు చూసేవారు. ఈ ముగ్గురూ మద్యం సిండికేట్‌లో కీలక పాత్ర పోషించినట్లు సిట్ నిర్ధారించింది

# ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో భారీ ఎన్‌కౌంటర్.. కీలక మావోయిస్టులు హతం..

ఆంధ్రా, ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. నక్సల్స్ ఏరివేతే లక్ష్యంగా భద్రతా దళాలు ముందుకు సాగుతున్నాయి. ఆంధ్రా గ్రే హౌండ్స్, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో కీలక మావోయిస్టు నాయకులు మృతి చెందారు. నక్సల్స్ నుంచి భద్రతా దళాలు రెండు ఏకే 47 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాయి. ఇప్పటివరకూ నలుగురు మావోయిస్టులు కాల్పుల్లో మృతి చెందినట్లు సమాచారం. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఇంకా కాల్పులు కొనసాగుతూనే ఉన్నాయి.ఇద్దరు కీలక నేతలు హతం..ఆంధ్ర- ఒడిశా సరిహద్దు ఎన్ కౌంటర్ లో హతమైన నలుగురిలో ఇద్దరు కీలక మావోయిస్టు నేతలున్నారు. వీరిలో ఒకరు మావోయిస్ట్ పార్టీలో డిస్ట్రిక్ట్ కమిటీ సభ్యులుగా పనిచేస్తున్న వాగ పోడియామిగా గుర్తించారు. ఇతడిపై ప్రభుత్వం 8 లక్షల రివార్డ్ ప్రకటించింది. ఎన్ కౌంటర్ లో చనిపోయిన మరో కీలక నేత సౌత్ జోనల్ కమిటీ సభ్యుడు కాకూరి పామ్మడన్న ప్రభుత్వం గుర్తించింది. కాకూరి తలపై 20 లక్షలు రివార్డ్ ప్రకటన ఉంది. ఎన్ కౌంటర్ లో మరణించిన ఇరువురు నేతల నుంచి గ్రే హౌండ్స్ పోలీసులు అధునాతన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.కాగా, ఇవాళ ఉదయం తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లోనూ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. 20



మావోయిస్టులు మృతి చెందినట్లు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ధృవీకరించారు. భద్రతా దళాలు మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లో తలదాచుకుంటున్న మావోయిస్టులను మట్టుబెట్టడమే ధ్యేయంగా భద్రతా దళాలు ఈ కీలక ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి.

# సంపాదకీయం

గురువారం 08-05-2025

## పాకిస్తాన్ కు భారత్ రిటర్న్ గిఫ్ట్..

పహల్గాం దాడి తర్వాత భారత్ ప్రతీకార చర్యకు పూనుకుంటుంది. ఈ దాడిలో అమాయకమైన భారత పౌరులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను అంతం చేసేలా చర్యలు తీసుకుంటామని ఇప్పటికే భారత్ గట్టిగా వార్నింగ్ ఇచ్చింది. అయితే ఎప్పుడెప్పుడు అని ఎదురుచూస్తున్న భారత్కు ఈ అర్ధరాత్రి యుద్ధం ప్రారంభించింది. విఆపరేషన్ సింధూర్' పేరుతో ప్రారంభించిన ఈ యుద్ధం లో భాగంగా ఉగ్రవాద శిబిరాలపై బాంబుల వర్షం కురిపించింది. దీంతో చాలామంది ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది. అయితే కవ్వింపు చర్యల్లో భాగంగా పాకిస్తాన్ సరిహద్దుల్లో కాల్పులకు తెగబడింది దాదాపు 12 రోజుల పాటు సంయమనం పాటించిన భారత్... ఆపరేషన్ సింధూర్ పేరిట పాక్ వెన్నులో వణుకు పుట్టించిందొ. అర్ధరాత్రి 1.44 గంటలకు పాక్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై మెరుపు దాడులు చేసింది భారత్ ఆర్మీ. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆర్మీ చేపట్టిన ఈ వైమానిక దాడులతో దాయాది దేశం ఉక్కిరిబిక్కిరవుతోంది. అయితే ఈ స్ట్రైక్స్ కేవలం టీజర్ మాత్రమేనని.. ఇది 'ఆపరేషన్ సింధూర్' మొదటి దశ మాత్రమేనా.! త్వరలో మరిన్ని దాడులు ఉండొచ్చుంటూ సైన్యం నుంచి సంకేతాలు అందుతున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇక పాక్ టెర్రరిస్ట్ లాంచ్ ప్యాడ్‌ల ధ్వంసంతో దేశమంతా సంబరాలు జరుపుకుంటున్నారు ప్రజలు.అటు పాకిస్తాన్, పీఓకేలోని టెర్రరిస్టుల స్థావరాలే లక్ష్యంగా చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్'పై మిత్ర దేశాలకు భారత్ సమాచారం అందించింది. దాడుల అనంతరం అమెరికా, యూకే, రష్యా, సౌదీ అరేబియా, యూఏఈ సహా.. పలు దేశాల ప్రతినిధులకు, సీనియర్ అధికారులతో మాట్లాడారు ఉన్నతాధికారులు. టెర్రర్ క్యాంప్‌లపై దాడికి కారణాల్ని వివరించారు. టెర్రరిజాన్ని అంతమొందించాలనే ఈ స్ట్రైక్స్ చేసినట్టు వివరించారు. ప్రక్ ప్రజలకు ఎలాంటి హాని జరగలేదని చెప్పారు.జమ్ము కాశ్మీర్లోని పహల్గంలో ఏప్రిల్ 22వ తేదీన ఉగ్రవాదులు ఆకస్మికంగా ఈ ప్రాంతానికి వచ్చి భారత పౌరులను నిర్దాక్షిణ్యంగా కాల్చివేశారు. అయితే ఇందులో మహిళలు విడిచిపెట్టి వారి భర్తలను కళ్లెదుటే కాల్చివేయడం కాల్చివేసింది. అంతేకాకుండా హిందువులు ఎవరు అని అడిగి మరీ చెప్పడం భారత్ ను దెబ్బ కొట్టడమే లక్ష్యమని అంటున్నారు. ఈ దాడి కేవలం కొందరిపై మాత్రమే కాదని యావత్ దేశంపై అని ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారు. దీనికి ప్రతీకారంగా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. ఇందులో భాగంగా అవసరమైతే యుద్ధం కూడా చేయాల్సి వస్తుందని ఇదివరకే చెప్పారు.అయితే తాజాగా ప్రారంభించిన యుద్ధానికి 'ఆపరేషన్ సింధూర్' అని పేరు పెట్టారు. సింధూర్ అంటే కేవలం నామమాత్రమైన పేరు మాత్రమే కాదని, మహిళలు భర్తలకు ప్రతిరూపంగా నుదుటన కుంకుమను ధరిస్తారు.కానీ పహల్గాం లో మహిళలను విడిచిపెట్టి వారి భర్తలను చంపి వారి నుదుటన ఉన్న కుంకుమను చెరిపివేశారు. ఈ కుంకుమమరోసారి చెరిగిపోకుండా ఉగ్రవాదులను అంతం చేయడమే లక్ష్యమని? అందుకే ఈ ఆపరేషన్కు.. 'ఆపరేషన్ సింధూర్' అని పేరు పెట్టినట్లు చెబుతున్నారు. ఉగ్రవాదులను అంత చేసి మహిళల గౌరవాన్ని నిలబెడతామని ఈ సందర్భంగా ఈ ఆపరేషన్కు ఈ పేరు పెట్టినట్లు చెబుతున్నారు.యితే భారత్, పాకిస్తాన్ మధ్య ప్రధానంగా ఉన్న నది సింధూ నది. ఈ నది నీళ్లను ఆపివేయడంతో అసలైన యుద్ధం మొదలైందని.. అందుకే దీనికి ఆపరేషన్ సింధూర్ అని పేరు పెట్టినట్లు మరి కొందరు అంటున్నారు. కానీ ముఖ్యంగా మహిళల కోసమే ఈ పేరును నిర్ణయించినట్లు మరి కొందరు అంటున్నారు. ఏది ఏమైనా 'ఆపరేషన్ సింధూర్'పేరుతో ప్రారంభమైన ఈ యుద్ధంలో భారత్ పై చేయి సాధిస్తుందని నమ్మ పలుకుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఉగ్రవాదులపై మిస్సైల్స్ దాడి చేసిన వీడియోలు బయటకు వచ్చాయి. ఉగ్రవాదుల జాడ తెలుసుకున్న ఆర్మీ ఆ శిబిరాలను కుప్ప కూల్చేందుకు తీవ్రంగా కసరత్తు చేస్తున్నాయి. అయితే ఈ సమయంలో పాక్ చేస్తున్న కాల్పులను కూడా తిట్టుకొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తంగా 'ఆపరేషన్ సింధూర్' విజయవంతం కావాలని యావత్ భారతదేశం కోరుకుంటుంది.ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారతదేశం పాకిస్తాన్ లోని అనేక ప్రదేశాలపై దాడి చేసింది. దీనిపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, ప్రజలకు ఇది జరగబోతుందని ముందే తెలుసునని అన్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, "ఓవల్ కార్యాలయంలోకి వెళ్తున్నప్పుడే మాకు ఈ విషయం తెలిసింది. గతంలో జరిగిన కొన్ని సంఘటనల ఆధారంగా ప్రజలకు ఏదో జరగబోతుందని తెలుసునని నేను అనుకుంటున్నాను. వారు చాలా కాలంగా పోరాడుతున్నారు. మీరు దీని గురించి ఆలోచిస్తే, వారు అనేక దశాబ్దాలు, శతాబ్దాలుగా పోరాడుతున్నారు. ఇది చాలా త్వరలోనే ముగుస్తుందని నేను ఆశిస్తున్నాను.""మాకు ఎటువంటి అంచనా లేదు' ఇంతలో, భారత సైన్యం యొక్క 'ఆపరేషన్ సిందూర్' గురించి జూ స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి మాట్లాడుతూ, "దీని గురించి మాకు తెలుసు. అయితే, ప్రస్తుతానికి మాకు ఎటువంటి అంచనా లేదు. మారుతున్న పరిస్థితి పర్యవేక్షిస్తున్నాము." అని అన్నారు.భారత సైన్యం చర్యపై రక్షణ మంత్రిత్వ శాఖ మాట్లాడుతూ, "ఒక నేపాలీతో సహా 26 మంది మరణానికి ప్రతీకారంగా, భారత దేశం ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది, ఇది అనాగరికమైన పహల్గామ్ ఉగ్రవాద దాడికి కచ్చితమైన సంయమనంతో కూడిన ప్రతిస్పందన. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై లక్ష్యంగా దాడులు జరిగాయి, సరిహద్దు ఉగ్రవాద ప్రణాళిక మూలాలను లక్ష్యంగా చేసుకున్నాయి. ముఖ్యంగా, పాకిస్తాన్ సైనిక స్థావరం ఏదీ దెబ్బతినలేదు, ఇది భారతదేశం సంయమనంతో చేసిన దాడి.

# ఉగ్రసంస్థల కోసమే టీఆర్ఎఫ్

**అందుకే.. ఆపరేషన్ సింధూర్.. త్రివిధ దళాల రియాక్షన్ ఇదే..**

**భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ**

**పార్లమెంట్‌పై దాడి నుంచి తాజాగా జరిగిన పహల్గామ్ దాడి వరకూ మొత్తం 350 మంది పౌరులు మృతి**

**నేటి వరకు 600 మందికి పైగా సైనికులు మృతి**

**ముంబై దాడుల తర్వాత ఇదే పెద్ద దాడి**

ఢిల్లీ:పాకిస్తాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌పై భారత త్రివిధ దళాల అధికారులు స్పందించారు. మీడియాతో మాట్లాడుతూ గతంలో పార్లమెంట్‌పై దాడి నుంచి తాజాగా జరిగిన పహల్గామ్ దాడి వరకూ మొత్తం 350 మంది పౌరులు మృతి చెందారని చెప్పారు. అలాగే 600 మందికి పైగా సైనికులు మృతిచెందారన్నారు. ఇకపై ఇలాంటివి జరగకుండా ఉండేందుకే ఆపరేషన్ సింధూర్ చేపట్టినట్లు తెలిపారు. పహల్గామ్‌లో పౌరులను విచక్షణారహితంగా కాల్చి చంపారని, ఈ దాడిలో 25 మంది భారతీయ పౌరులు, ఒక నేపాలీ మృతిచెందారని చెప్పారు. పహల్గామ్ దాడి అత్యంత హేయమైనదని తెలిపారు. ముంబై దాడుల తర్వాత ఇదే పెద్ద దాడి అని, జమ్మూకశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోవడమే ఉగ్రవాదుల పన్నాగమని చెప్పారు.ఉగ్రవాదాన్ని అరికట్టడంలో ఐరాస విఫలమైందని రక్షణశాఖ అధికారులు పేర్కొన్నారు. టిఆర్ఎఫ్ అనేది లష్కరే తొయిబాకు ఒక ముసుగు వంటిదన్నవారు. ఉగ్రసంస్థల కోసమే టిఆర్ఎఫ్ పనిచేస్తోందన్నారు. నిఘా వ్యవస్థల ద్వారా ఉగ్రదాడులకు పాల్పడ్డవారిని గుర్తించామని చెప్పారు. అంతర్జాతీయ వేదికలపై ప్రపంచ దేశాలను పాక్ తప్పుదారి పట్టిస్తోందని, ఉగ్రవాదానికి పాకిస్థాన్ స్వర్గధామంగా మారిందని దుయ్యబట్టారు. భారత్‌పై రానున్న రోజుల్లో ఉగ్రదాడి జరిగే అవకాశం ఉందని.. నిఘా వర్గాలు హెచ్చరించాయన్నారు. ఉగ్రసంస్థల మౌలిక వసతులు ధ్వంసం చేసేందుకే సరిహద్దు దాటి భారత్ దాడి చేసిందని స్పష్టం చేశారు. పహల్గామ్ దాడి తర్వాత పాక్ ఎలాంటి దిద్దుబాటు చర్యలు చేపట్టలేదని తెలిపారు. పహల్గామ్ దాడిలో మరో కుట్ర కూడా ఉందని, కశ్మీర్‌తో పాటూ దేశంలో విద్వేషాలు రెచ్చగొట్టాలని చూశారని తెలిపారు.కశ్మీర్‌ను గతేడాది 2.3కోట్ల మంది పర్యాటకులు సందర్శించారని రక్షణశాఖ అధికారులు తెలిపారు. జమ్మూకశ్మీర్ పర్యాటకంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతోందన్నారు. పహల్గామ్ దాడితో ఇదంతా దెబ్బతీయాలని చూశారని చెప్పారు. అందుకే ఉగ్రవాదులకు సరైనరీతిలో బుద్ధి చెప్పామని వివరించారు. పాక్‌లో ఉగ్రసంస్థలు ఉన్నాయని 2023లోనే ఐరాస దృష్టికి తీసుకెళ్లామని గుర్తు చేశారు. పాకిస్తాన్ సీమాంతర్ దాడులకు పాల్పడేవారిని కచ్చితంగా శిక్షిస్తాంమన్నారు. పాకిస్తాన్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలపై భారత్ దాడి చేసిందని, భారత్ చేసిన దాడి బాధ్యతాయుతమైనదంటూ భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నా

# రైలులో గంజాయి స్వాధీనం - ఇద్దరు అరెస్టు

సికింద్రాబాద్.గంజాయి అక్రమ రవాణా ముఠా గుట్టును రైల్వే పోలీసులు రట్టు చేసారు. కాచిగూడ రైల్వే స్టేషన్ లో ఇద్దరు ముఠా సభ్యులను అరెస్ట్ వారి నుండి లక్షా 57వేల విలువైన 3కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు సికింద్రాబాద్ జీఆర్పీ డీఎస్పీ ఎస్ ఎన్ జావేద్ తెలిపారు.కాచిగూడ జీఆర్పీ ఇన్ స్పెక్టర్ ఆర్ ఎల్లప్ప ఆధ్వర్యంలో జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా జరిపిన ఆకస్మిక తనిఖీల్లో 1వ ప్లాట్ ఫారంపై ఒరిస్సాకు చెందిన భాగబన్ చంప్టి, సుమంత మహంతి అనే ఇద్దరు వ్యక్తులు గంజాయితో పట్టుబడ్డారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా విశాఖ పట్నం నుండి విశాఖపట్నం మహబూబ్ నగర్ ఎక్స్ ప్రెస్ రైల్ లో హైదరాబాద్ కు గంజాయిని తరలిస్తున్నట్లు తేలిందని చెప్పారు. ప్రధాన నిందితుడు ఒరిస్సాకే చెందిన భవన్ సుబుధి ఆదేశాలతో గంజాయిని హైదరాబాద్ కు తరలిస్తున్నట్లు ఒక ట్రిప్ కు వారికి 5వేలు చొప్పున కమిషన్ అతడు ఇస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. విశాఖ పట్నంలో తమకు అప్పగించిన గంజాయిని హైదరాబాద్ లో తిరిగి అతడికి అప్పగించడం కోసమే రైల్వే స్టేషన్ లో వేచి ఉన్నట్లు వెల్లడించారు. వీరి నుండి 1.57లక్షల విలువైన గంజాయి స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు చెప్పిన డీఎస్పీ కేసు నమోదు చేసుకొని ప్రధాన నిందితుడి వేటలో పడినట్లు వివరించారు.

# 9 టెర్రర్ క్యాంప్‌లు.. జస్ట్ 24 నిమిషాల్లో ఖతం..

న్యూఢిల్లీ, భారతీయ పౌరుల ఊపిరి తీసి హాయిగా సేద తీరుతున్న ఉగ్ర మూకలను ఊచకోత కోసింది ఇండియన్ ఆర్మీ. సరిగ్గా తెల్లవారుజాము సమయంలో ఊహించని రీతిలో అటాక్ చేసి ఆ నర రూప రాక్షసుల అంతు చూసింది. 9 ఉగ్ర శిబిరాలపై ఏక కాలంలో 24 క్షిపణులు దాడి చేసి సమస్తం నేలమట్టం చేశాయి. ఇంత విధ్వంసం కేవలం 24 నిమిషాల్లోనే పూర్తవడం విశేషం. పెళ్లై పది రోజులైనా కాకుండా, సింధూరానికి దూరమైన ఆడబిడ్డ కన్నీటి సాక్షిగా ఆపరేషన్ సిందూర్, పేరుతో ఉగ్రమూకల అంతు చూసింది ఇండియన్ ఆర్మీ. మే 7వ తేదీన తెల్లవారుజామున 1:05 నుంచి 1:30 గంటల వరకు భారత సైన్యం, నావికాదళం, వైమానిక దళం సంయుక్తంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించాయి. కేవలం 24 నిమిషాల్లోనే ఉగ్రమూకల స్థావరాలను నేలమట్టం చేశాయి.ఇండియన్ ఆర్మీ దెబ్బకు ఉగ్రవాదులు కకావికలం,24 క్షిపణలు ఏక కాలంలో ఎటాక్ చేయడంతో ఉగ్రవాదులు కకావికలం అయ్యారు. పేలుడు సంభవించిన సమీపంలోని ఉగ్రవాదులు భయంతో అటూ ఇటూ పరుగులు తీయడం ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో.. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌తో కలిసి మాట్లాడుతూ ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ఈ ఆపరేషన్ జరిగిందని అన్నారు. పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థలు జరిపిన దాడిలో ఒక నేపాలీ జాతీయుడు సహా 26 మంది ప్రాణాలు కోల్పోగా, అనేక మంది గాయపడ్డారు. దీనికి ప్రతిచర్యగానే, ఈ అటాక్ అని స్పష్టం చేశారు.ఈ ఆపరేషన్ వ్యూహంలో మార్పును సూచిస్తుందని కల్నల్ ఖురేషి అన్నారు.గత మూడు దశాబ్దాలుగా, పాకిస్తాన్ పీవోజేకే, పాకిస్తాన్ అంతటా రిక్రూట్‌మెంట్ కేంద్రాలు, శిక్షణా ప్రాంతాలు, లాంచ్ ప్యాడ్‌లు వంటి ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నిర్మిస్తోంది. ఈ ఆపరేషన్ ఆ సౌకర్యాలను కూల్చివేసి భవిష్యత్తులో దాడులను నిరోధించడానికి ఉద్దేశించింది అని ఆమె చెప్పారు. భారతదేశంపై మరిన్ని దాడులు జరగబోతున్నాయని మా నిఘా వర్గాలు సూచించాయి. అందుకే.. ఈ ఉదయం ఉగ్రవాద నిర్మూలనా ఆపరేషన్ చేపట్టాం. మా హక్కును మేము ఉపయోగించుకున్నాం. మా చర్యలు తీవ్రతరం కానివి. బాధ్యతాయుంగా ఉన్నాయి. ఉగ్రవాదుల మౌలిక సదుపాయాలను కూల్చివేయడంపైనే దృష్టిసారించడం జరిగింది. అని విదేశాంగ కార్యదర్శి విక్రవ్ మిస్రీ అన్నారు.దాడులు జరిగిన ఉగ్రస్థావరాలివే:ముజఫరాబాద్, కోట్లి, బహవల్పూర్, రావలకోట్, చక్స్వారీ, భీంబర్, నీలం వ్యాలీ, జీలం, చక్వాల్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఇండియన్ ఆర్మీ దాడులు చేసింది. ఇవన్నీ ఉగ్రవాద శిబిరాలకు స్థావరాలుగా నిఘా సంస్థలు చాలా కాలంగా అనుమానిస్తున్నాయి. ఈ ప్రదేశాలు లష్కరే తోయిబా, జైషే మొహమ్మద్ లతో అనుబంధంగా ఉన్నాయని బలమైన ఆధారాలు కూడా ఉన్నాయి. ఈ రెండు ఉగ్రవాద సంస్థలు భారతదేశంలో అనేక సంవత్సరాలుగా దాడులకు పాల్పడ్డాయి. ఇక దాడికి గురైన తొమ్మిది ప్రదేశాలలో ఐదు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉన్నాయి. నాలుగు పాకిస్తాన్ ప్రధాన భూభాగంలో ఉన్నాయి. ముఖ్యంగా బహవల్పూర్ జెఎంకు బలమైన కోటగా ప్రసిద్ధి చెందింది. ముజఫరాబాద్, భీంబర్‌లను గతంలో భారత భద్రతా సంస్థలు కాశ్మీర్‌లోకి చొరబడటానికి రవాణా, లాజిస్టిక్స్ పాయింట్లుగా గుర్తించాయి. ప్రభుత్వం తెలిపిన వివరాల ప్రకారం.. ఆపరేషన్ సిందూర్ సూపర్ సక్సెస్ అయ్యింది. లక్షిత స్థావరాలన్నీ ధ్వంసమయ్యాయి. శిక్షణా శిబిరాలు, ఆయుధ గోదాములు, స్టేజింగ్ సౌకర్యాల ధ్వంసమైనట్లు భారత ప్రభుత్వం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ విస్తృతంగా జరిగినప్పటికీ.. పాకిస్తాన్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదు.

భారీ నష్టం:భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో 70 మందికి పైగా ఉగ్రవాదులు మరణించగా, 60 మందికి పైగా గాయపడ్డినట్లు సమాచారం. భూమి నుండి, ఆకాశం నుండి ప్రయోగించే క్షిపణులను ఉపయోగించి భారత్ ఈ దాడులు చేసింది. నిఘా డ్రోన్‌ల ద్వారా రియల్ టైమ్ పర్యవేక్షణ.. తక్కువ పౌరుల ప్రాణనష్టంతో లక్ష్య ఛేదనను నిర్ధారించబడటానికి వీలు కల్పించిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# టేకులపల్లి మండలంలో ౨౦ ఎకరాలకు ఎల్టీఆర్ కేసు

**గిరిజనేతరులతో రాజీ కోసం రంగంలోకి దిగిన గిరిజన ప్రజా ప్రతినిధులు**

**ఎల్టీఆర్ కేసు రాజీ పడాలి లేదంటే మీ అంతు చూస్తాం అంటు బెదిరింపులు**

భద్రాద్రి కొత్తగూడెం టేకులపల్లి మండలంలోని కొప్పురాయి రెవెన్యూ గ్రామం ఒక మారుమూల ఏజెన్సీ ప్రాంతం. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని అనేక ఏజెన్సీ గ్రామాలలాగే కొప్పురాయి ప్రాంతం కూడా నేతల దయా దాక్షిణ్యాల కోసం ఎదురు చూస్తున్నది. ఎన్నికలప్పుడు తప్ప అధికారులు, నాయకులు దృష్టి పెట్టని ఆదివాసి ప్రాంతాల్లో ఒకటి. ఈ ప్రాంతంలోకి ఎనబయ్యో దశకంలో ఆంధ్రకు చెందిన గుంటూరు ప్రాంతం నుండి అగ్ర వర్ణానికి చెందిన వారు వలస వచ్చారు. అమాయక ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వందల ఎకరాల రెవెన్యూ భూములను వారి కబంధ హస్తాల్లోకి తీసుకున్నారు. అడిగేవారు లేకపోవడంతో మరో అగ్ర వర్ణానికి చెందిన కుటుంబాలను కూడా కొప్పురాయి ఏజెన్సీ ప్రాంతానికి ఆహ్వానించి ఇప్పటి వరకూ సుమారు నాలుగు వందల ఎకరాల వ్యవసాయ భూములను గిరిజన చట్టాలను ఉల్లంఘించి తమ స్వాధీనంలోకి తెచ్చుకున్నారు. తరతరాలుగా ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగిన ఆదివాసీలకు పట్టుమని ఐదెకరాలకు కూడా పట్టాలు లేకుండా జీవిస్తుండగా ఎనభయ్యో దశకంలో వలస వచ్చిన రెండు అగ్ర వర్ణ కుటుంబాలకు వారితో పాటు వచ్చిన వారి బంధువర్గాలకు ఒక్కొక్కళ్ళకు ఇరవై ఎకరాలకు పట్టాలు కలిగి ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. రెవెన్యూ అధికారుల సహాయంతో ఆదివాసీ చట్టాలకు తూట్లు పొడిచి పట్టాలు పొందడమే కాకుండా అక్కడే పుట్టిపెరిగిన గిరిజనులు అడవికి వెళ్లే దారులను సైతం మూసి ఆదివాసీలపై దౌర్జనానికి దిగుతున్నారు. మామిడి, జామాయిల్ సాగు చేస్తూ కోట్ల రూపాయలు గడిస్తున్నారు. వారి స్వాధీనంలో ఉన్న భూములలో నుండి ఆదివాసీలు నడవడానికి కూడా అనుమతించని అరాచక భూస్వామ్య వ్యవస్థ కొప్పురాయి రెవెన్యూ ప్రాంతంలో వెళ్ళూనుకుంది. గిరిజనులకు చెందవలసిన వందల ఎకరాలను ఆక్రమించుకుంటూ వారిపైనే దౌర్జన్యాలకు దిగుతున్న అగ్ర వర్ణ గిరిజనేతరులపై ఆదివాసులు కన్నెర్ర చేశారు. కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయంలో ఎల్టీఆర్ కేసు నమోదు చేయాలని పదకొండు కుటుంబాలపై ఫిర్యాదు చేయడంతో అందరికీ నోటీసులు వచ్చాయి. దీంతో బెంబేలెత్తిన గిరిజనేతరులు రాజీ ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ అన్యాయపు రాజీ ప్రయత్నంలో గిరిజన ప్రజా ప్రతినిధులు, ఆదివాసి కుల పెద్దలే ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం.

## 30 మంది ఉగ్రవాదులు హతం

న్యూఢిల్లీ భారత ఆర్మీ చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్' లో ఇప్పటివరకు 30 మంది ఉగ్రవాదులు మరణించినట్లు తెలుస్తోంది. బహవల్పూర్ లోని మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మసూద్ అజార్ హెడ్ క్వార్టర్, జైషే మహమ్మద్ కు చెందిన మదర్సాలో ఉగ్రవాదులు ఉన్నారన్న పక్కా సమాచారంతో ఆర్మీ మెరుపు దాడి చేసింది. దీంతో అక్కడ 30 మంది ఉగ్రవాదులు హతమైనట్లు సమాచారం. ఇదే విషయాన్ని పాక్ మీడియాలో ధ్రువీకరించినట్లు తెలుస్తోంది.

## భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పై స్పందించిన ట్రంప్

న్యూఢిల్లీ మంగళవారం రాత్రి భారత్ చేపట్టిన అపరేషన్ సిందూర్ పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఇరు దేశాలు ఉద్రిక్తతలు తగ్గించుకోవాలి. ఇరు దేశాల మధ్య పరిస్థితిలు చాలా దారుణంగా ఉన్నాయి.. భారత్, పాక్లు దశాబ్దాలుగా గొడవ పడుతున్నాయి. రెండు శక్తివంతమైన దేశాలు రోడ్లపైకి వచ్చి ఘర్షణ పడాలని ఎవరూ కోరుకోరు. ప్రపంచానికి శాంతి కావాలి.. ఘర్షణలు వద్దని అయన వ్యాఖ్యానించారు.

## గౌలిపుర స్లాటర్ హౌజ్ ను పరిశీలించిన జీహెచ్ఎంసి కమిషనర్

హైదరాబాద్ పాతబస్తీ గౌలిపుర మేకల మండి కమేల స్లాటర్ హౌస్ ను జి.హెచ్.ఎం.సి. కమిషనర్ ఆర్. వి . కర్ణన్ పరిశీలించిన అనంతరం ఆరికటిక సంఘం నాయకులు. స్థానికుల తో స్లాటర్ హౌస్ నిర్మించి ఎన్ని సంవత్సరాలు అవుతుంది ప్రారంభం కాకపోవడానికి కారణాలు ఏమిటి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్. వి కర్ణాన్ . అరె కటిక సంఘం నాయకులతో స్లాటర్ హౌస్ ను త్వరలోనే ప్రారంభం కల్పించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ వెంకన్న. గౌలిపుర కార్పొరేటర్ ఆలేభాగ్యలక్ష్మి.స్థానిక నాయకుల తో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## సైనికదాడలపై హర్షం

సికింద్రాబాద్ పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై భారత ఆర్మీ దాడి చేసి గట్టిగా బుద్ధి చెప్పిందని సికింద్రాబాద్ లోని యువకులు సంబరాలు జరుపుకున్నారు.పార్టీలకతీతంగా యువకులంతా ఏకమై త్రివర్ణ పతాకాలతో సీతాఫలమండిలో ర్యాలీ నిర్వహించి, మిఠాయిలు తినిపించుకుంటూ జయజయ ధ్వానాలు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది భాస్కర గిరి మాట్లాడుతూ ఆపరేషన్ సింధూరం పేరిట ఈ రోజు తెల్లవారుజామున 2గంటల ప్రాంతంలో మన భారత ఆర్మీ పాకిస్థాన్ లోని 9ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి 80మంది ఉగ్రవాదులను మట్టుబెట్టిందని తెలిపారు. ఇది పహల్గాంలో అమరులైన టూరిస్టులపై జరిగిన దాడికి ప్రతీకార చర్య మాత్రమే కాదు, ఆ అమరులకు ఘనమైన నివాళిగా పేర్కొన్నారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని వేడుకున్నారు. దేశాధినేత ఎలా ఉండాలి అంటే మోడీ లాగా ఉండాలని చెప్పుకునే విధంగా ఉందని ప్రధాని నరేంద్ర మోడీని చూసి భారతీయులంతా గర్వపడుతున్నట్లు వెల్లడించారు.

## పలు ఉత్తరాది ప్రాంతాల విమానాలను రద్దు చేసిన ఎయిర్ ఇండియా

రంగారెడ్డి ఇండియా పాకిస్తాన్ యుద్ధం నేపథ్యంలో ప్రముఖ ఎయిర్ ఇండియా కంపెనీ ఈరోజు నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి జమ్మూ, శ్రీనగర్, లేహ్, జోద్పూర్, అమృత్సర్, భుజ్, జాంనగర్, చండీగఢ్, రాజ్కోట్ ప్రాంతాలకు తమ విమాన సర్వీసు నిలిపివేస్తున్నట్లు ఎయిర్ ఇండియా ట్విట్టర్ లో పోస్ట్ చేసింది. అమృత్సర్ నుండి విదేశాలకు వెళ్లే రెండు అంతర్జాతీయ విమానాలను కూడా ఢిల్లీ కి ఎయిర్ ఇండియా అధికారులు మార్చారు. ప్రస్తుతం యుద్ధమేఘాల పరిస్థితుల్లో ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నట్టు ప్రయాణికులకు జరుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది.

## ఆల్విన్ డివిజన్ లో ఆపరేషన్ సింధూర్ సంబరాలు

కూకట్ పల్లి ఉగ్రవాదుల నిర్మూలనే లక్ష్యంగా నేడు భారత వైమానిక దళం ఆపరేషన్ సింధూర్ పేరిట నిర్వహించిన దాడులకు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఆల్విన్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బాణ సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పాకిస్తాన్ జెండాను రోడ్డుపై పడవేసి కాలుతో తొక్కుతూ పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గామ్ లో 10 రోజుల క్రితం అమాయక ప్రజలను టార్గెట్గా చేసుకొని దాడులు నిర్వహించిన ఉగ్రమూకలకు తగిన శాస్తి జరిగిందని అన్నారు.

ఆపరేషన్ సింధు పేరిట ఆరు చోట్ల భారత సైన్యం జరిపిన దాడులకు తమ మద్దతు ఎప్పుడు ఉంటుందని అన్నారు. భర్తలు కోల్పోయిన మహిళలకు న్యాయం చేయాలని ఉద్దేశంతోనే ఆపరేషన్ సింధూర్ నిర్వహించడం చనిపోయిన వారికి తగిన నివాళి అని వ్యాఖ్యానించారు. భారతదేశంలో మరోసారి ఉగ్రదాడి జరగాలంటే పాకిస్తాన్ కు భయం పుట్టేలా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పార్టీలకు అతీతంగా భారత ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న వాటికి సహకరిస్తామని అన్నారు.

# ఆపరేషన్ సింధూర్ పేరు ఎందుకు పెట్టారో తెలుసా..

హైదరాబాద్, మే 7 పహల్గామ్‌దాడిలో ఉగ్రవాదులు పురుషులను మాత్రమే ఎంచుకుని కాల్చి చంపి ఎందరో మహిళల నుదుటి సిందూరం తుడిచేసిన కారణంగానే ఆపరేషన్‌కు 'సింధూర్' అని నామకరణం చేశారు. పహల్గామ్ ఉగ్రదాడిలో కళ్లముందే భర్తలను కోల్పోయిన భార్యలకు చేసే న్యాయమే ఆపరేషన్ సింధూర్. కేంద్రం ఆ అర్థంలోనే ఈ ఆపరేషన్‌కు ఆ పేరు ఖరారు చేసింది. అదీగాక కుంకుమ పువ్వుకు ప్రసిద్ధి గాంచిన కశ్మీర్ లోయలో పహల్గామ్ ఉగ్రదాడులతో పాకిస్తాన్ రక్తం పారించింది. పాక్ ఉగ్రదాడికి జవాబుగా ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రతీకార దాడులు చేపట్టింది భారత సైన్యం.పహల్గామ్‌లో రక్తం పారించిన ఉగ్రవాద దాడికి భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుంది. దాడి జరిగిన తర్వాత బిహార్‌లో ప్రధానమంత్రి వార్నింగ్ ఇచ్చినట్టుగానే వారి స్థావరాల్లో వారికి సమాధి కట్టేశారు. కొన్ని రోజుల నుంచి పక్కా సమాచారాన్ని సేకరించి ఉగ్రస్థావరాల లెక్కలు తీసి మరీ టార్గెట్ చేసింది భారత్. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ముజఫరాబాద్‌లోని ఉగ్రవాద స్థావరాలపై సాయుధ దళాలు దాడులు చేశాయి. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ సీరియస్‌గా రియాక్ట్ అయింది. దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను ఒక్కరిని కూడా విడిచిపెట్టేది లేదని ప్రధాని మోదీ తీవ్రస్వరంతో హెచ్చరించారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా భారత సైన్యానికి చెందిన వివిధ రంగాలతో, అధికారులతో, దేశ అంతర్గత భద్రతకు సంబంధించిన విభాగాలతో ప్రధాని, హోం, డిఫెన్స్ మంత్రులు విడతలు విడతలుగా చర్చలు జరుపుతూ వచ్చారు. ప్రతిపక్షాలు సహా ఈ విషయంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నా సరే.. తమ మద్దతు ఉంటుందని అండగా నిలిచాయి. ఈ నేపథ్యంలో మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత.. 9 ఉగ్రవాద స్థావరాలను తుడిచిపెట్టేస్తూ భారత్ వైమానిక దాడులు నిర్వహించింది.పహల్గామ్ దుర్ఘటన తాలూకు గాయాలు ఇంకా మానక ముందే, భారత్ తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తన పోరాట పటిమను నిరూపించింది. అంతర్జాతీయ సమాజం నుంచి వస్తున్న సానుకూల స్పందనలు, సంపూర్ణ సహకారం లభిస్తుండటంతో, ఉగ్రవాదాన్ని భూస్థాపితం చేసే వరకు భారత్ వెనకడుగు వేయదని స్పష్టమవుతోంది. ఇది కేవలం ప్రతీకార చర్య కాదు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత ఆత్మగౌరవం నినదించిన సందర్భం! ఈ దాడులు ఎక్కడపడితే అక్కడ కాకుండా, పహల్గామ్ దాడికి సూత్రధారులుగా భావిస్తున్న 9 నిర్దిష్ట ఉగ్ర స్థావరాలపైనే జరిగాయి. మన గడ్డపై హింసను సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్న కీలక ఉగ్రవాద కేంద్రాలను ధ్వంసం చేయడమే లక్ష్యంగా సైన్యం ముందుకు కదిలింది. పాకిస్థాన్ సైనిక స్థావరాల జోలికి పోకుండా, కేవలం ఉగ్రవాద కార్యకలాపాలకు అడ్డాగా మారిన చోట్లనే మన బలగాలు ప్రహరించాయి. అత్యంత పక్కా ప్రణాళికతో, ప్రెసిషన్ స్ట్రైక్స్‌తో ఈ ఆపరేషన్ విజయవంతమైంది.ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత సైన్యం తన సత్తాను మరోసారి నిరూపించింది. దేశ భద్రతకు భంగం వాటిల్లితే ఎక్కడైనా, ఎప్పుడైనా ప్రహరించడానికి సిద్ధంగా ఉన్నామని ఈ చర్య ద్వారా చాటిచెప్పింది

# దామోదర రాజనర్సింహ కు పరిస్థితి అర్థమైందా?



హైదరాబాద్, మే 7, తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దామోదర రాజనర్సింహ, పార్టీలో జరుగుతున్న అంతర్గత సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఐక్యత లోపం, నాయకుల మధ్య విభేదాలు, బహిరంగ వివాదాలు పార్టీ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ నేపథ్యంలో, ఆయన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారాయి.దామోదర రాజనర్సింహ ఆందోళనకు ప్రధాన కారణం, నారాయణఖేడ్‌లో ఇటీవల జరిగిన సంఘటన. కాంగ్రెస్ నాయకులు బహిరంగ వేదికపై ఘర్షణకు దిగడం, ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి సమక్షంలోనూ వివాదాలు చోటు చేసుకోవడం ఆయనను తీవ్రంగా కలవరపెట్టింది. ఈ ఘటన పార్టీలో నాయకుల మధ్య సమన్వయ లోపాన్ని స్పష్టంగా తెలియజేసిందని ఆయన పేర్కొన్నారు. 'పార్టీ నాయకులు బహిరంగంగా కొట్టుకోవడం ఏమిటి? ఇలాంటి చర్యలు పార్టీని ఎలా కాపాడతాయి?' అని ఆయన ప్రశ్నించారు.నారాయణఖేడ్ ఘటనతో పాటు, సోషల్ మీడియాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులపై వస్తున్న విమర్శలు కూడా దామోదర ఆవేదనకు కారణమని తెలుస్తోంది. కొందరు నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియా వేదికల ద్వారా పార్టీ నాయకత్వంపై తమ అసంతృప్తిని వెల్లడిస్తున్నారు. ఇటువంటి చర్యలు పార్టీ ఇమేజ్‌ను దెబ్బతీస్తాయని, శత్రు పక్షాలకు ఆయుధం అందిస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ బలం దాని స్వేచ్ఛాయుత వాతావరణమని, అదే సమయంలో అది బలహీనతగా కూడా మారుతుందని దామోదర రాజనర్సింహ సూచించారు. 'పార్టీలో అభిప్రాయ బేదాలు సహజం. ఒక నాయకుడికి మరో నాయకుడితో విభేదాలు ఉండవచ్చు. కానీ, బహిరంగంగా వివాదాలు సష్టించడం పార్టీకి నష్టం కలిగిస్తుంది,' అని ఆయన అన్నారు. పార్టీ అంతర్గత సమస్యలను పరిష్కరించేందుకు బలమైన నాయకత్వం అవసరమని, నాయకులంతా ఒకే అజెండాతో ముందుకు సాగాలని ఆయన సూచించారుదివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డిని ఉదాహరణగా చూపుతూ, దామోదర రాజనర్సింహ నాయకులకు ఐక్యత పాఠం చెప్పారు. 'వైఎస్సార్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు. అయినా, పార్టీని ఒక తాటిపై నడిపించి, అధికారంలోకి తెచ్చారు. ఆయన స్ఫూర్తిని నీతి నాయకులు అనుసరించాలి,' అని ఆయన పేర్కొన్నారు. పార్టీ ఈ రోజు అధికారంలో ఉండటం వెనుక ఎందరో నాయకులు, కార్యకర్తల త్యాగాలు ఉన్నాయని, ఆ శ్రమను గౌరవించాల్సిన బాధ్యత నాయకులపై ఉందని ఆయన గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య విభేదాలు, వర్గాలు సహజమేనని, అయితే అవి పార్టీ నాశనానికి దారితీయకూడదని దామోదర హెచ్చరించారు. 'పార్టీలో ఎంతో మంది కీలక నాయకులు ఉన్నారు. రాజకీయ విభేదాలు తప్పవు. కానీ, అందరూ ఐక్యంగా ఉంటూ, పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడంపై దష్టి పెట్టాలి,' అని ఆయన సూచించారు. సంగారెడ్డిలో జరిగిన కాంగ్రెస్ జిల్లా నాయకుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు, ఇక్కడ ఆయన కార్యకర్తలను ఉద్దేశించి, వారి కషే నాయకుల విజయానికి కీలకమని పేర్కొన్నారు.తెలంగాణ కాంగ్రెస్ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చినప్పటికీ, అంతర్గత సవాళ్లు ఆ పార్టీని వెంటాడుతున్నాయి. నాయకుల మధ్య వర్గాలు, అసంతప్తులు, సమన్వయ లోపం వంటి సమస్యలు పార్టీ బలాన్ని దెబ్బతీస్తున్నాయి. ఇటీవల సంగారెడ్డి డీసీసీ సమావేశంలో ఇందిరమ్మ కమిటీల్లో ప్రాధాన్యత లేకపోవడంపై నాయకులు ఘర్షణకు దిగిన ఘటన కూడా ఈ సమస్యలను మరింత స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, దామోదర రాజనర్సింహ వ్యాఖ్యలు పార్టీ నాయకులకు ఒక హెచ్చరికగా, ఐక్యతకు పిలుపుగా నిలుస్తాయి.

# వేంపాడు ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

-నూతన రేషన్ షాపు ను ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్

మంథని,వేంపాడు ప్రజలకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇచ్చిన హామీని నెరవేర్చారని కాంగ్రెస్‌మండల పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ అన్నారు.మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని వేంపాడు గ్రామ ప్రజలు రేషన్ సరుకుల కొరకు అనేక ప్రయాసలకు ఓర్చుతు ఉదృతంగా ప్రవహించే బొక్కల వాగు దాటి రేషన్ సరుకులు తీసుకోవడం జరిగేది ఇట్టి సమస్యను గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి గ్రామ ప్రజలు తీసుకువచ్చారు. ఆ సమయంలో శ్రీధర్ బాబు అసెంబ్లీ ఎన్నికల అనంతరం గ్రామంలో తప్పకుండా రేషన్ షాపు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు బుధవారం ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో వేంపాడు గ్రామంలో నూతన రేషన్ షాపు ను ఏర్పాటు చేయగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. రేషన్ షాపు ప్రారంభించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజీమ్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ అమిరి శెట్టి శ్యామల కుమారస్వామి, నాయకులు తోకల మల్లేష్, కావటి భూమయ్య, సమ్మయ్య, సందీప్, అయిలి మల్లేష్, కుమారస్వామి, శ్రీనివాస్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఏం మాయ చేశావో రేవంత్...





హైదరాబాద్, మే 7, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జాయింట్ యాక్షన్ కమిటీ మే 7, 2025 నుంచి ప్రారంభం కావాల్సిన సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసింది. రవాణా శాఖ మంత్రితో జరిగిన చర్చలు సఫలమవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, డిమాండ్లు నెరవేరకపోతే భవిష్యత్తులో మళ్లీ సమ్మెకు దిగుతామని జేఏసీ హెచ్చరించింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమ్మెను నివారించడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన వ్యూహంలో బహిరంగ విజ్ఞప్తులు, ఆర్థిక సంక్షోభం గురించి స్పష్టత, చర్చలకు తలుపులు తెరవడం ఉన్నాయి రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ, ఆర్టీసీ ఇప్పుడిప్పుడే లాభాల బాటలో ఉందని, సమ్మె వల్ల సంస్థకు, రాష్ట్రానికి నష్టం జరుగుతుందని అన్నారు. ఆర్టీసీని "మీ సంస్థ"గా అభివర్ణిస్తూ, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని చెప్పారు.ఆర్థిక సంక్షోభం వివరణ: రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉందని, నెలకు రూ.18,500 కోట్ల ఆదాయంలో రూ.6,500 కోట్లు అప్పుల చెల్లింపుకు, రూ.6,500 కోట్లు జీతాలు, పెన్షన్లకు ఖర్చవుతున్నాయని వివరించారు. రాష్ట్రానికి కనీసం రూ.22,500 కోట్లు అవసరమని, ప్రస్తుతం రూ.12,000 కోట్ల లోటు ఉందని తెలిపారు. ఈ పరిస్థితిలో సమ్మె సరైన నిర్ణయం కాదని వాదించారు.: సమస్యలను చర్చించడానికి రవాణా మంత్రితో సంప్రదించాలని, ప్రభుత్వం లాభాలనుకార్మికులచేతుల్లో పెడతామని, వాటిని ఎలా ఉపయోగించాలో సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ సానుకూల వైఖరి కార్మికులలో విశ్వాసం కలిగించింది. రేవంత్ రెడ్డి ఈ విధంగా భావోద్వేగ, ఆర్థిక, మరియు రాజకీయ కోణాలను సమర్థవంతంగా ఉపయోగించి సమ్మెను తాత్కాలికంగా నివారించారు.సమ్మె వాయిదా వెనుక చర్చలు, ఒత్తిళ్లు, మరియు వ్యూహాత్మక నిర్ణయాలు ఉన్నాయి. రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌తో జరిగిన చర్చలు నిర్ణయాత్మకంగా ఉన్నాయి. ఈ చర్చలకు ముందు, ఏంఅ సమ్మెకు పూర్తిగా సిద్ధమై, హైదరాబాద్‌లో కవాతు నిర్వహించి, తమ ఐక్యతను చాటింది. అయితే, ప్రభుత్వం చివరి నిమిషంలో చర్చలకు ఆహ్వానించడం, హామీలు ఇవ్వడంవల్ల ఏంఅ సమ్మెను వాయిదా వేసింది. సమ్మె ఒత్తిడి మధ్య, ప్రభుత్వం ఆర్టీసీతో సహా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులుతో కమిటీ ఏర్పాటు చేసింది.

పరిష్కారానికి హామీలు..సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్టీసీ ఏంఅనేతలుజరిపిన చర్చలుజరిపారు. సానుకూల ఫలితాలను ఇచ్చాయి. ప్రభుత్వం ఇచ్చిన కీలక హామీలు ఇవీ.

ఆంక్షల ఎత్తివేత: ఆర్టీసీ యూనియన్లపై ఉన్న ఆంక్షలను తొలగిస్తామని హామీ.

ఖాళీల భర్తీ: ఆర్టీసీలో ఖాళీలను త్వరలో భర్తీ చేస్తామని హామీ.

ఉద్యోగ భద్రత: ఉద్యోగ భద్రతకు సంబంధించి సర్కులర్ జారీ చేస్తామని హామీ.

విద్యుత్‌బస్సులసమీకరణ: కేంద్రంనుంచిరాయితీపై విద్యుత్‌బస్సులుకొనుగోలు చేసి ఆర్టీసీకి అందజేస్తామని హామీ.

కారుణ్య నియామకాలు: కారుణ్య నియామకాలను రెగ్యులర్ ప్రాతిపదికన చేపడతామని హామీ.

ప్రభుత్వ ఉద్యోగుల గుర్తింపు: ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే విషయంలో సానుకూలంగా స్పందించారు.ఈ హామీలపై నమ్మకంతో ఏంఅ తాత్కాలికంగా సమ్మెను వాయిదా వేసింది. అయితే, ఈ హామీలు అమలులో స్పష్టత లేకపోతే, మళ్లీ సమ్మెకు దిగుతామని ఏంఅ చైర్మన్ వెంకన్న స్పష్టం చేశారు.గత నెలలో, ఆర్టీసీ ఏంఅ తమ 21 డిమాండ్లు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, జీతాల సవరణ, బకాయిల చెల్లింపు వంటివి నెరవేర్చకపోవడంతో మే 6, 2025 అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ప్రకటించింది. ఈ మేరకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మరియు లేబర్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేకపోవడంతో సమ్మె నిర్ణయం తీసుకున్నారు. అయితే, ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకొని, మే 6న చర్చలకు ఆహ్వానించడం వల్ల సమ్మె తాత్కాలికంగా నిలిచిపోయింది.ఆర్టీసీ సమ్మెతోపాటు, తెలంగాణలోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో సీనియర్ ఐఏఎస్ అధికారులు నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, మరియు కృష్ణ భాస్కర్ ఉన్నారు. ఈ కమిటీ ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి, వారి సమస్యలపై నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది. ఈ చర్య ఆర్టీసీతో సహా ఇతర రంగాల ఉద్యోగుల సమస్యలను దీర్ఘకాలంలో పరిష్కరించే దిశగా ఒక అడుగుగా చూడవచ్చు.సమ్మె వాయిదాతో లక్షలాది మంది ప్రయాణికులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వారు ఊపిరి పీల్చుకున్నారు. ఆర్టీసీ బస్సులపై ఆధారపడే విద్యార్థులు, ఉద్యోగులు, మరియు చిన్న వ్యాపారులకు ఈ నిర్ణయం తాత్కాలిక ఉపశమనం కలిగించింది. అయితే, ఏంఅ సమ్మెను పూర్తిగా రద్దు చేయకుండా తాత్కాలికంగా వాయిదా వేయడం, డిమాండ్ల అమలుపై ఒత్తిడిని కొనసాగించే వ్యూహంగా కనిపిస్తోంది.

# ధీటుగా బదులిస్తాం

ఇస్లామాబాద్,భారత్ మెరుపు దాడులపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందించారు. సమయం చూసుకుని బదులుగా స్పందిస్తామని అన్నారు. మోసపూరిత శత్రువు పాకిస్థాన్ లోని 5 ప్రాంతాల్లో దాడులు చేసింది. భారత్ చర్యలకు పాకిస్థాన్ కచ్చితంగా బదులు తీర్చుకుంటుంది. శత్రువును ఎలా ఎదుర్కోవాలో పాకిస్థాన్ ఆర్మీకి తెలుసు.. ప్రత్యర్థి దుష్ట ప్రణాళికలను ఎట్టి పరిస్థితుల్లోనూ నెరవేరనీయమని అన్నారు. భారత్ దాడులను అయన యుద్ధ చర్యలుగా అభివర్ణించారు.

# వేసవి ఎండల్లో అకాల వానలు.. ఎందుకీ వైపరీత్యం..

హైదరాబాద్, మే 7, (న్యూస్ పల్స్) వేసవి కాలంలో, ముఖ్యంగా మే నెలలో, తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు 42?45 డిగ్రీల సెల్సియస్‌కు చేరుతాయి. అయితే, ఈ సంవత్సరం వాతావరణంలో ఆకస్మిక మార్పులు కనిపిస్తున్నాయి. విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం ప్రకారం, ఈ అసాధారణ వర్షాలకు ఆరు ప్రధాన కారణాలు ఉన్నాయి.

ఉపరితల ద్రోణులు, ఆవర్తనాలు:

ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, బంగాళాఖాతం ప్రాంతాల్లో ఏర్పడే ఉపరితల ద్రోణులు తెలుగు రాష్ట్రాల్లో ఈదురు గాలులు, వర్షాలకు కారణమవుతున్నాయి.

అల్పపీడన ప్రభావం: బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనాలు ఆకస్మిక వర్షాలు, పిడుగులను తెస్తున్నాయి.

అధిక ఉష్ణోగ్రతలు: అధిక ఉష్ణోగ్రతలు సాయంత్రం వేళల్లో వాతావరణ అస్థిరతను సృష్టించి, వర్షాలకు దారితీస్తున్నాయి.

స్థానిక వాతావరణ అస్థిరత: సముద్రం నుంచి వచ్చే తేమ వాయువులు, ఉష్ణోగ్రతల వ్యత్యాసాలు స్థానికంగా వర్షాలను ప్రేరేపిస్తున్నాయి.

సముద్ర ఉష్ణోగ్రతల పెరుగుదల: బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం తేమ స్థాయిలను పెంచి, వర్షాలకు కారణమవుతోంది.

అర్బన్ హీట్ ఐలాండ్ ఎఫెక్ట్: హైదరాబాద్, విశాఖపట్టణం వంటి నగరాల్లో పట్టణీకరణ వల్ల ఉష్ణోగ్రతలు పెరిగి, సాయంత్రం వర్షాలు కురుస్తున్నాయి.

అకాల వర్షాల ప్రభావం..

ఈ ఆకస్మిక వర్షాలు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర ప్రభావం చూపాయి. ఆంధ్రప్రదేశ్‌లో పిడుగులు, ఈదురు గాలుల కారణంగా 8 మంది మరణించారు, వీరిలో తిరుపతి, ప్రకాశం, బాపట్ల, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో బాధితులు ఉన్నారు. తెలంగాణలో భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి.

పంట నష్టం: మామిడి, అరటి, బొప్పాయి, వరి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నూజివీడులో 100 ఎకరాలకు పైగా మామిడి పంట నష్టపోగా, చిత్తూరు జిల్లాలో వర్షాలు, గాలులు మామిడి రైతులకు నష్టం కలిగించాయి. తెలంగాణలో 25,000 ఎకరాల్లో పంట నష్టం సంభవించినట్లు అధికారులు అంచనా వేశారు.

ధాన్యం నష్టం: కొనుగోలు కేంద్రాల్లో ఉన్న 5,000 టన్నుల ధాన్యం తడిసి నాశనమైంది.

మౌలిక సదుపాయాల నష్టం: తెలంగాణలో చర్లపల్లి రైల్వే స్టేషన్, సిద్ధిపేటలోని టోల్ గేట్ పైకప్పులు గాలులకు దెబ్బతిన్నాయి.

ప్రాంతాల వారీగా వర్షాల తీవ్రత

ఆంధ్రప్రదేశ్: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యాయి. కాకినాడలో మే 4న 100.5 మి.మీ. వర్షపాతం రికార్డయింది. ప్రకాశం, కృష్ణా, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు.

తెలంగాణ: ఖమ్మం, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. హైదరాబాద్‌లో సాయంత్రం వేళల్లో తేలికపాటి వర్షాలు, ఉదయం 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

మరో మూడు రోజులు..

వాతావరణ శాఖ ప్రకారం, ఈ పరిస్థితి మరో 2?3 రోజులు కొనసాగే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో అల్లూరి సీతారామరాజు, విశాఖపట్టణం, కాకినాడ జిల్లాల్లో భారీ వర్షాలు, ఇతర ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి.

వేసవిలో వర్షాలు సాధారణమేనా?

వేసవి కాలంలో తేలికపాటి వర్షాలు కురవడం అసాధారణం కాదు, అయితే ఈ సంవత్సరం వర్షాల తీవ్రత మరియు పరిమాణం సాధారణం కంటే ఎక్కువగా ఉన్నాయని వాతావరణ నిపుణులు తెలిపారు. బంగాళాఖాతంలో అల్పపీడనాలు, సముద్ర ఉష్ణోగ్రతల పెరుగుదల, స్థానిక వాతావరణ అస్థిరతలు ఈ వర్షాలకు కారణమవుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా వాతావరణ మార్పులు (క్లైమేట్ చేంజ్) కారణంగా ఇటువంటి ఆకస్మిక వాతావరణ సంఘటనలు పెరుగుతున్నాయి. ఈ ధోరణి భవిష్యత్తులో మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.తీసుకోవాల్సిన జాగ్రత్తలుఈ అకాల వర్షాలు, పిడుగులు ప్రమాదకరంగా మారుతున్నందున,



ప్రజలు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచిస్తోంది.

పిడుగు హెచ్చరికలను గమనించండి: వాతావరణ శాఖ జారీ చేసే రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లను అనుసరించండి.బహిరంగ ప్రదేశాలను నివారించండి: వర్షం, పిడుగుల సమయంలో చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో నిలబడకండి.వ్యవసాయ రక్షణ చర్యలు: రైతులు పంటలను రక్షించడానికి తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టడం, తాటాకు షీట్లతో కప్పడం వంటి చర్యలు తీసుకోవాలి.విద్యుత్ జాగ్రత్తలు: ఈదురు గాలుల సమయంలో విద్యుత్ లైన్లు, పరికరాల నుంచి దూరంగా ఉండండి.ప్రభుత్వ సహాయం: పంట నష్టం జరిగిన రైతులు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించి నష్టపరిహారం కోసం దరఖాస్తు చేసుకోవాలి.తెలుగు రాష్ట్రాల్లో వేసవి కాలంలో సంభవిస్తున్న అకాల వర్షాలు వాతావరణ మార్పుల ఫలితంగా రైతులకు, సామాన్య ప్రజలకు సవాళ్లను తెచ్చిపెడుతున్నాయి. ఈ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండడం, ప్రభుత్వ హెచ్చరికలను పాటించడం అత్యవసరం. వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు దీర్ఘకాలిక వ్యూహాలు, సాంకేతికతలను అవలంబించడం ద్వారా ఈ సవాళ్లను అధిగమించవచ్చు.

# మళ్లీ అమల్లోకి బేబి కిట్

ఏలూరు, మే 7, కూటమి ప్రభుత్వం మరో పథకాన్ని పునరుద్ధరించింది. బేబీ కిట్ పథకాన్ని మళ్లీ అమలు చేయనున్నట్టు ప్రకటించింది. ఈ పథకం ద్వారా నవజాత శిశువులకు మేలు జరగనుంది. మరోవైపు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బేబీ కిట్ పథకాన్ని పునరుద్ధరించింది. ఈ స్కీమ్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన బాలింతలకు, నవజాత శిశువుల సంరక్షణ కోసం ఉచితంగా కిట్ ఇస్తారు. 2014-2019 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం ఈ పథకాన్ని "ఎన్టీఆర్ బేబీ కిట్" పేరుతో అమలు చేసింది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక.. ఈ పథకాన్ని ఆపేసింది. తాజాగా ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ పునరుద్ధరించిందనవజాత శిశువులకు అవసరమైన ప్రాథమిక వస్తువులను అందించడం ద్వారా.. వారి ఆరోగ్యాన్ని, పరిశుభ్రతను కాపాడటం, శిశు మరణాలను తగ్గించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇది ఆర్థికంగా కూడా సహాయపడుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన బాలింతలందరూ ఈ పథకానికి అర్హులు. ఈ కిట్‌లో సుమారు రూ. 1000 నుండి రూ. 2000 విలువ చేసే వస్తువులు ఉంటాయని అధికారులు చెబుతున్నారు.

ఏయే వస్తువులు ఉంటాయి.. : బేబీ బెడ్ కమ్ క్యారియర్ (దోమతెరతో సహా) వాటర్ ప్రూఫ్ కాట్ షీట్,బేబీ డ్రెస్, వాషబుల్ నేప్కిన్స్, టవల్, బేబీ పౌడర్, బేబీ షాంపూ, బేబీ ఆయిల్,బేబీ సబ్బు,సోప్ బాక్స్,శానిటైజర్,కొన్ని రకాల క్రీములు, బేబీ రాటిల్ టాయ్, వివరాలు సేకరించి..ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం జరిగిన వెంటనే బాలింతలకు ఈ కిట్‌లను అందజేస్తారు. గతంలో అమల్లో ఉన్న ఈ పథకం కొంతకాలం నిలిచిపోగా.. జిల్లాల వారీగా ప్రసవాల వివరాలు సేకరించి మళ్లీ పునరుద్ధరించారు. పొరుగు రాష్ట్రాల్లో అమలవుతున్న ఇలాంటి పథకాలను కూడా అధికారులు పరిశీలించారు.పేద, మధ్యతరగతి మహిళలకు ఆర్థిక భారం తగ్గుతుంది.నవజాత శిశువులకు అవసరమైన ప్రాథమిక వస్తువులు అందుబాటులో ఉంటాయి.శిశువులకు ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. శిశు మరణాల రేటును తగ్గించడంలో సహాయపడుతుంది.

# ఏడేళ్ల తర్వాత డీఎస్సీ

విజయవాడ,మే 7, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 16 వేలకు పైగా ఉపాధ్యాయ కొలువుల భర్తీకి గత నెలలో మెగా డీఎస్సీ 2025 నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియ త్వరలోనే ముగియనుంది. మే 15వ తేదీతో ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ముగుస్తుంది. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు సూచించారు. మరోవైపు జూన్ 6 నుంచి ఆన్‌లైన్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత వెలువడిన అతి పెద్ద డీఎస్సీ ఉద్యోగ నోటిఫికేషన్ ఇదే కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది నిరుద్యోగులు పోస్టులకు పోటీపడనున్నారు. మొత్తం 16,347 పోస్టులను ఈ నోటిఫికేషన్ కింద భర్తీ చేయనున్నారు. 1994 నుంచి 2018 వరకు తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ హయాంలో స్పెషల్, లిమిటెడ్ రిక్రూట్‌మెంట్లతో కలిపి మొత్తం 13 డీఎస్సీల ద్వారా ఏకంగా 1.8 లక్షల మంది ఉపాధ్యాయుల నియామకాలను పూర్తి చేశారు.ఏపీలో చివరిగా 2018లో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది. ఆ తర్వాత ఒక్క నోటిఫికేషన్ కూడా వెలువడక పోవడంతో దాదాపు ఏడేళ్లుగా అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం పడిగాపులు కాశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కొత్త అభ్యర్థులకు అవకాశం కల్పించేందుకు గతేడాది అక్టోబరులో టెట్ కూడా నిర్వహించింది. ఇక 2024 నవంబరులోనే డీఎస్సీ సిలబస్ కూడా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే డీఎస్సీ ప్రకటన జారీ చేయవల్సి ఉండగా.. ఎస్సీ ఉపవర్గీకరణ అమలు నేపథ్యంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలలో జాప్యం నెలకొంది. ఎస్సీ వర్గీకరణ గత నెలలో పూర్తి కావడంతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారు. అలాగే స్పోర్ట్స్ కోటాను 3 శాతానికి పెంచడమే కాకుండా 421 పోస్టులకు తాజాగా డీఎస్సీ నోటిఫికేషన్ కూడా విడుదల చేశారు.మొత్తం పోస్టుల్లో జిల్లా స్థాయిలో 14,088 పోస్టులు, రాష్ట్ర, జోనల్ స్థాయిలో 2,259 పోస్టులు ఉన్నాయి. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తులు, పురపాలక, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, జువెనైల్ సంక్షేమ పాఠశాలల్లోని ఖాళీలకు జిల్లా స్థాయిలో నియామకాలు చేపట్టనున్నారు. అన్ని రకాల ఎస్జీటీ పోస్టులు 6,599 పోస్టులు, స్కూల్ అసిస్టెంట్లు 7,487 పోస్టులు, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు 14,088 పోస్టులు ఉన్నాయి. ఇక రాష్ట్ర స్థాయి పోస్టులు 259 ఉన్నాయి. జోన్ 1లో 400, జోన్ 2లో 348, జోన్ 3లో 570, జోన్ 4లో 682 పోస్టులు ఉన్నాయి. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తు, పురపాలక పాఠశాలల్లో మొత్తం 13,192 ఖాళీలు ఉన్నాయి. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో 881, జువెనైల్ పాఠశాలల్లో 15, రాష్ట్ర స్థాయిలో భర్తీ చేసే బధిరులు, అంధుల పాఠశాలల్లో 31 పోస్టులు ఉన్నాయి.

# ఆలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచండి.

## కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి, గంగమ్మ ఆలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గంగ జాతర సందర్భంగా ఆలయంలో భక్తులకు కల్పించిన ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ భక్తులతో మాట్లాడి వారికి కావాల్సిన సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతర కు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు.

ఆలయంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. క్యూ లైన్ల వద్ద భక్తుల మధ్య తోపులాట జరగకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, ఆలయ ఈ.ఓ. జయకుమార్, ఏసీపీ బాలాజీ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రాజు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో జోరుగా రియల్ వ్యాపారం



విజయవాడ, మే 7, అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరై పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవం చేశారు మరో మూడేళ్లలో ప్రజా రాజధాని అందుబాటులోకి వస్తుందని ప్రకటించారు. ఏపీ సీఎం చంద్రబాబు పై తనకు నమ్మకం ఉందని.. ఆయన చేసి తీరుతారని ప్రధాని ప్రకటించారు. దీంతో అమరావతికి కొత్త ఊపిరి వచ్చినట్లు అయింది. అయితే అమరావతి రాజధాని కాకుండా.. సమాన స్థాయిలో అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా ఊపందుకోవడం విశేషం. అమరావతి ప్రాంతంలో ఎక్కడ చూసినా రియల్ ఎస్టేట్ హడావిడి కనిపిస్తోంది. మూతపడిన ఆఫీసులు తెరుచుకుంటున్నాయి. లేఅవుట్ సరిహద్దు రాళ్లకు రంగులు పడుతున్నాయి. లేఅవుట్లలో కొత్తగా ఫ్లెక్సీలు, జెండాలు కడుతున్నారు. వాటి విక్రయాల కోసం మార్కెటింగ్ సిబ్బందిని నియమిస్తున్నారు.2014లో రాష్ట్ర విభజన జరిగింది. తెలంగాణ విభజిత రాష్ట్రం కాగా.. ఏపీ నవ్యాంధ్రప్రదేశ్ గా మారింది. అటువంటి సమయంలో అందరి అభిప్రాయంతో అమరావతిని రాజధానిగా ఎంపిక చేశారు చంద్రబాబు. దాదాపు 33 వేల ఎకరాల భూమిని రైతుల స్వచ్ఛందంగా అమరావతి రాజధాని కోసం ఇచ్చారు. అది మొదలు తెలంగాణలో ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు అమరావతి వైపు చూడడం ప్రారంభించారు. ఆంధ్రుల రాజధాని అమరావతి ప్రపంచ దేశాల్లో భావి నగరంగా మారుతుందని ఆశించారు. అందుకే పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేసి ప్లాట్లను విక్రయించే ప్రయత్నం చేశారు. దీంతో అక్కడ భూముల ధరలు ఆకాశానికి అంటాయి. కానీ 2019లో అధికారం చేతులు మారడం.. అమరావతి రాజధాని నిర్వీర్యం కావడం.. మూడు రాజధానులు తెరపైకి రావడం చకచకా జరిగిపోయాయి. అప్పటివరకు జెట్ స్పీడ్ తో వెళ్లిన రియల్ ఎస్టేట్ వ్యాపారం అమాంతం పడిపోయింది. గత ఐదేళ్లలో ఆ రంగం పై ఆధారపడిన వ్యాపారులు, ఉద్యోగులు వీధిన పడిన పరిస్థితి నెలకొంది. ఇక్కడ వ్యాపారం పెట్టుబడులు పెట్టిన వారంతా లబోదిబోమన్నారు. కానీ ఎట్టకేలకు టిడిపి కూటమి అధికారంలోకి రావడంతో అమరావతికి కొత్త కళ వచ్చింది. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి.ప్రస్తుతం అమరావతి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకుంటోంది. అమరావతిలో పొలాలను ఎక్కడా కొనే పరిస్థితిలో లేదు. కోర్ క్యాపిటల్ పరిధిలో పొలాలు కొనగలిగే రేంజ్ లో కూడా ధరలు లేవు. అమరావతి చుట్టుపక్కల, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఎక్కడ కూడా పొలాలు కొనుగోలు చేయడానికి ధర అందుబాటులో లేదు. ప్రస్తుతం ఒక అమరావతి ప్రాంతంలోనే కాకుండా.. గుంటూరు, విజయవాడ, మంగళగిరి, తెనాలి, బాపట్ల వరకు ధరలు భారీగా పెరుగుతున్నాయి. దీంతో సామాన్యులు అక్కడ కొనుగోలు చేసే పరిస్థితి మాత్రం కనిపించడం లేదు.గత అనుభవాల దృష్ట్యా అమరావతిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పై పెట్టుబడి పెట్టే వారు మాత్రం చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. గతం మాదిరిగా దూకుడుగా అడుగు వేసే పరిస్థితి లేదు. పెట్టుబడి పెట్టాలనుకునే వాళ్లు కొద్ది రోజులు ఆగుదాం అని ఆలోచిస్తున్నారు. మరికొందరు అయితే కేంద్ర ప్రభుత్వం సహాయం, రాష్ట్ర ప్రభుత్వం దూకుడు, పార్లమెంట్లో ప్రత్యేక చట్టం వంటి వాటిని దృష్టిలో పెట్టుకొని భూముల కొనుగోలుకు మొగ్గు చూపుతున్నారు. అయితే ఒకటి మాత్రం నిజం. గతంతో పోల్చుకుంటే కొనుగోలు సంఖ్య మాత్రం పెరగడం లేదు. ఈ విషయాన్ని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ సైతం ధ్రువీకరిస్తోంది. మొత్తానికైతే అమరావతిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకుంది. కానీ గత మాదిరిగా దూకుడుగా వెళ్లడం లేదు.

# గిరిజన జాతరకు భారీగా నిధులు

విజయనగరం,మే 7, మన్యం దేవతగా గిరిజనుల దేవతగా పూజలందుకుంటున్న మోదకొండమ్మకు ప్రతి సంవత్సరం మే నెలలో జాతర నిర్వహిస్తారు. ఈ ఏడాది మే 11 నుంచి మూడు రోజుల పాటు జాతర చేయనున్నారు. ఈ మేరకు ఉత్సవ, ఆలయ కమిటీలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత దీనిని రాష్ట్ర గిరిజన జాతరగా ప్రకటించారు. మొదటి రెండేళ్లు ఏడాదికి 50 లక్షలు చొప్పున నిధులు విడుదల చేశారు. ఆ తర్వాత ఆ లెక్కను కోటికిపెంచారు.మోదకొండమ్మ జాతర ఏటా మే నెలలో రెండో వారంలో నిర్వహించడం ఆనవాయితీ. విశాఖ పట్టణానికి 120 కిలోమీటర్ల దూరంలో పాడేరులో స్వయంభువుగా వెలసింది అమ్మవారు. మోదం అంటే సంతోషం అని అర్థం. గిరుల్లో వెలసిన దేవత కాబట్టి కొండమ్మ అని కలసి...మోదకొండమ్మ అని పూజలందిస్తున్నారు భక్తులు. ఒడిశా కోరాపుట్ జిల్లాలో నందపురం అనే ప్రాంతం కళింగ దేశంలో ఓ రాజ్యంగా ఉండేది. ఆ నందపురాన్ని రాణి మాకలశక్తి, భైరవుడు పాలించేవారు. వీరికి ఏడుగురు కుమార్తెలు, ఓ కొడుకు. వారిలో మొదటి సంతానమే మోదకొండమ్మ. చిన్నప్పటి నుంచీ మహిమలు చూపే మోదకొండమ్మ మహిషాసుర సంహారం సమయంలో ఆదిపరాశక్తికి సహాయపడిందని పురాణాలు చెబుతున్నాయి. మోదకొండమ్మ మేనత్తకు ఏడుగురు కుమారులు ఉండేవారట. దేశిరాజులుగా పిలిచే ఆ ఏడుగురిని మోదకొండమ్మ అక్కచెల్లెళ్లు ఏడుగురు వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత పాడేరులో పినవేనం అనే రాతి గుహ వద్ద స్వయంభువుగా కొలువుదీరిందనీ...మోదకొండమ్మ చెల్లెళ్లు కూడా వివిధ ప్రాంతాల్లో వెలిశారని కథనం. కొన్నాళ్లక్రితం ఇక్కడ ఏటా ప్రత్యేక పూజలు చేసేవారు. ఓసారి పూజల అనంతరం అంతా వెళ్లిపోయాక మోదకొండమ్మ తన చెల్లెళ్లతో కలసి విందు ఆరగిస్తోందిట. ఆ సమయంలో పూజారి వెనక్కు వెళ్లాడు. అంతదూరం తిరిగి వచ్చిన పూజారిని చూసి మోదకొండమ్మ...తన దర్శనం కోసం ఇంత దూరం ఎవరూ రావొద్దని చెప్పి...ఈ చెంబు పడేచోట తాను కొలువై ఉంటాయనని విసిరిందట. ఆ చెంబు పడిన చోట అమ్మవారి పాదాలు కనిపించడంతో వాటినే ప్రతిష్ఠించి పూజలు చేస్తున్నారు భక్తులు.ఆ తర్వాత కాలంలో తహసిల్దార్ దాసరిశర్మ అనే భక్తుడి కలలో అమ్మవారు కనిపించడంతో పాడేరులో ఆలయం నిర్మించారని కథనం.ఏడాది మొత్తం విశేష పూజలు నిర్వహించి ఏడాదికోసారి మే నెలలో మూడు రోజుల పాటు వైభవంగా జాతర నిర్వహిస్తారు. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాలతోపాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు కూడా భారీగా తరలివస్తారు. మొదటి రెండు రోజులూ స్థానిక సతకంపట్టు వద్ద అమ్మవారి ఘటాలను మేళతాళాలతో తీసుకొచ్చి పెడతారు. వాటిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు భక్తులు. సాయంత్రం ఆ ఘటాలను పురవీధుల్లో ఊరేగిస్తారు. మూడో రోజు తెల్లవారుజామునుంచే మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు బారులు తీరుతారు. విశేషమైన పూజలు, ఊరేగింపులతో ఉత్సవాలు ముగుస్తాయి. విశాఖ వరకూ ట్రైన్ లేదా బస్సులో చేరుకుంటే అక్కడి నుంచి మోదకొండమ్మ ఆలయానికి బస్సులు, ప్రేవేట్ వాహనాలు అందుబాటులో ఉంటాయి.జాతరకు వచ్చే భక్తుల సంఖ్య పెరగడంతో ఏర్పాట్ల ఖర్చు కూడా పెరుగుతోంది అంటున్నారు నిర్వాహకులు. అందుకే ప్రభుత్వం ఇస్తున్న కోటి రూపాయల నిధులను మూడు కోట్లకు పెంచాలని స్థానిక అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదించారు.

# జూన్ 1 నుంచి విమాన సేవలు



విశాఖపట్టణం, మే 7, ఏపీకి రాజధానిగా అమరావతి ఉంది. అమరావతి పునర్నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయి. మరో మూడేళ్లలో ప్రజా రాజధాని అందుబాటులోకి తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. మరోవైపు విశాఖ నగరాన్ని ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దాలని భావిస్తోంది. అందులో భాగంగా దిగ్గజ పారిశ్రామిక సంస్థలు విశాఖలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. ముఖ్యంగా ఐటీ సంస్థలు పెద్ద ఎత్తున కార్యకలాపాలు ప్రారంభిస్తున్నాయి. ఈ తరుణంలో విజయవాడ నుంచి విశాఖకు రాకపోకలు ఎక్కువగా సాగుతున్నాయి. రోడ్డు మార్గంలో వెళ్లాలంటే సమయం పడుతుంది. రైలు మార్గంలో కూడా జాప్యం జరుగుతోంది. మరోవైపు విజయవాడ నుంచి విశాఖకు నేరుగా విమాన సర్వీసులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గత కొద్దిరోజులుగా దీనిపై విమర్శలు వస్తుండడంతో కేంద్ర పౌర విమానయాన శాఖ దృష్టి పెట్టింది. రెండు నగరాలను కలుపుతూ విమాన సర్వీసులు అందుబాటులోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన చేశారు.విజయవాడ నుంచి విశాఖకు వెళ్లాలంటే.. చెన్నై నుంచి వచ్చే ఒకే విమానం అందుబాటులో ఉంది. అందుకే దానికి విపరీతమైన రద్దీ ఉంటుంది. దీంతో చాలామంది హైదరాబాద్ కు వెళ్లి.. అక్కడి నుంచి విశాఖకు చేరుకుంటున్నారు. మొన్న ఆ మధ్యన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు విమాన సర్వీసులపై ఆవేదన వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సైతం దీనిపై ఆవేదన వ్యక్తం చేశారు. పౌర విమానయాన సర్వీసులపై విమర్శలు రావడంతో సంబంధిత శాఖ దృష్టి పెట్టింది. విజయవాడ నుంచి విశాఖకు నేరుగా విమాన సర్వీసులను అందుబాటులోకి తెచ్చేందుకు నిర్ణయించింది. ఈ నిర్ణయం పై విమాన ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కొత్త విమాన సర్వీసులపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకీలక ప్రకటన చేశారు. జూన్ 1 నుంచి కొత్త విమాన సర్వీసును ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇండిగో సంస్థ ఆధ్వర్యంలో నడిచే ఈ విమానం ఉదయం ఏడు గంటల 15 నిమిషాలకు విజయవాడలో బయలుదేరుతుంది. ఎనిమిది గంటల 25 నిమిషాలకు విశాఖ చేరుకుంటుంది. తిరిగి ఉదయం 8 గంటల 45 నిమిషాలకు విశాఖ నుంచి బయలుదేరుతుంది. 9 గంటల 45 నిమిషాలకు విజయవాడ చేరుకుంటుంది. ఈ నూతన విమాన సర్వీసు తో విజయవాడ నుంచి విశాఖ వెళ్లే ప్రయాణికులకు కొంతవరకు రవాణా భారం తగ్గనుంది.ఇప్పటివరకు చెన్నై నుంచి విశాఖ వెళ్లే విమాన సర్వీస్ మాత్రమే అందుబాటులో ఉండేది. చెన్నై నుంచి ఉదయం ఎనిమిది గంటల ఐదు నిమిషాలకు విజయవాడ వచ్చే ఈ విమానం.. 8 గంటల 45 నిమిషాలకు విశాఖ బయలుదేరేది. కానీ చెన్నై నుంచి విమానంలో రద్దీ ఎక్కువగా ఉండేది. దీంతో ఎక్కువమంది హైదరాబాద్ మీదుగా విశాఖకు చేరుకునేవారు. ఇప్పుడు ఈ ఇబ్బందులు తొలగనున్నాయి. విజయవాడ నుంచి ఉదయం విశాఖ కు వెళ్లి.. పనులు చూసుకుని రాత్రికి అందుబాటులో ఉండే విమానాల్లో తిరిగి విజయవాడకు చేరుకోవచ్చని ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పౌర విమానయాన శాఖ నిర్ణయం పై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆనందం వ్యక్తం చేశారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ లో ఒక పోస్ట్ పెట్టారు.

# బీజేపీ, జనసేనలతో కూటమా...



విజయవాడ, మే 7, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు బీజేపీ కేంద్ర నాయకత్వం పెద్ద బాధ్యతలను అప్పగించే యోచనలో ఉన్నట్లు తెలిసింది. జనసేనలో ఉన్నప్పటికీ బీజేపీ పెద్దలు పవన్ పై ఎన్నో ఆశలు పెంచుకున్నారు. ముఖ్యంగా దక్షిణాదిన పవన్ కల్యాణ్ ను వచ్చే ఎన్నికల నాటికి ఉపయోగించుకోవాలని కేంద్ర నాయకత్వం భావిస్తుంది. దక్షిణాదిన బీజేపీకి సరైన ఇమేజ్ ఉన్న నేతలు లేరు. కర్ణాటకలో యడ్యూరప్ప మొన్నటి వరకూ ఉన్నా ఆయన రాజకీయాల నుంచి విశ్రాంతి తీసుకున్నారు. ఇక కర్ణాటకలో బీజేపీకి సరైన నేత లేరు. తమిళనాడు లోనూ బీజేపీని గెలిపించగల లీడర్ అంటూ కరువయ్యారు. కేరళ రాష్ట్రంలోనూ అదే పరిస్థితి. తెలంగాణలో నేతలు బలంగా ఉన్నప్పటికీ ఇమేజ్ ఉన్న నాయకుడు లేరు. ఆంధ్రప్రదేశ్ లోనూ సరైన నాయకత్వం లేదు. క్రౌడ్ పుల్లర్ లీడర్... అయితే దక్షిణాది రాష్ట్రంలో క్రౌడ్ పుల్లర్ గా ఒక నేత కావాలని బీజేపీ భావిస్తుంది. అందుకు పవన్ కల్యాణ్ ను ఎంచుకుంది. దక్షిణాదిన పవన్ చరిష్మాను ఉపయోగించుకోవాలని బీజేపీ బలంగా భావిస్తుంది. జనసేనలో ఉన్నప్పటికీ పవన్ కల్యాణ్ బీజేపీ కేంద్ర నాయకత్వం మాట జవదాటరు. వారిని కాదని పవన్ కల్యాణ్ ముందుకు అడుగు కూడా వేయరు. పవన్ కల్యాణ్ కు కూడా బీజేపీ కేంద్ర నాయకత్వం అంతే ప్రాధాన్యత ఇస్తుంది. ఢిల్లీకి తరచూ వెళ్లకపోయినప్పటికీ మోదీ, అమిత్ షాలు ఆయనతో టచ్ లో ఉంటారు. పవన్ కల్యాణ్ కూడా సనాతన ధర్మం నినాదం ఎత్తుకోవడం వెనక బీజేపీ డైరెక్షన్ ఉందన్న ప్రచారం జోరుగా సాగుతుంది. హిందూధర్మాన్ని ఆయన భుజానకెత్తుకున్నారు.. ఇక మోదీ ఇక్కడకు వచ్చినా, పవన్ కల్యాణ్ మోదీ సభకు వెళ్లినా పవన్ కల్యాణ్ ను ప్రత్యేకంగా పలకరిస్తారు. ఆయనకు ప్రత్యేకించి గౌరవం ఇవ్వడం వెనక కూడా ఇదే అంటున్నారు. తాజాగా అమరావతి రాజధాని పనుల పునర్నిర్మాణ శంకుస్థాపన సందర్భంగా జరిగిన సభలోనూ పవన్ కల్యాణ్ ను మోదీ ప్రశంసలతో ముంచెత్తారు. అంతేకాదు పవన్ కల్యాణ్ పై ప్రత్యేకంగా ఆప్యాయతను ప్రదర్శించారు. చాక్లెట్ ఇచ్చారని కొందరు విమర్శలు చేస్తున్నప్పటికీ పవన్ కల్యాణ్ ను సోదరుడుగా సంభోదిస్తూ మోదీ చేసిన ప్రసంగంతోనే ఆయనకు ఇచ్చిన విలువ అర్థమవుతుంది. మోదీ పవన్ కల్యాణ్ ను యువనేతగా అభివర్ణిస్తూ జనసేన క్యాడర్ కు మంచి కిక్కు అందించారు. వచ్చే ఏడాది తమిళనాడు ఎన్నికలు జరగనున్నాయి. తమిళనాడులో అన్నాడీఎంకేతో బీజేపీ పొత్తు పెట్టుకుంది. అక్కడ పళనిస్వామిని ముఖ్యమంత్రిగా ప్రకటించింది. అయితే అక్కడ బీజేపీ అత్యధిక స్థానాలను గెలుచుకునేందుకు పవన్ కల్యాణ్ ను ఉపయోగించుకోనుంది. పవన్ కల్యాణ్ కు కీలక బాధ్యతలను అప్పగించే యోచనలో కేంద్ర నాయకత్వం ఉంది. రానున్న తమిళనాడుతో పాటు భవిష్యత్ లో కర్ణాటక, తెలంగాణ ఎన్నికల్లోనూ పవన్ సేవలను ఉపయోగించుకోవాలని డిసైడ్ అయినట్లు సమాచారం. మొత్తం మీద బీజేపీ పవన్ కల్యాణ్ కు ఇస్తున్న ప్రయారిటీ చూసి కూటమిలోని కొందరు నేతలకు కన్ను కుడుతున్నా ఏం చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు.

# బంగాళాదుంపలు తెగ తింటున్నారా? ఆలూ అతిగా తింటే డేంజర్!



చాలామంది బంగాళాదుంపలను ఇష్టంగా తింటారు. బంగాళాదుంపలలో పోషకాలు ఉంటాయని అవి తింటే ఆరోగ్యంగా ఉంటామని భావిస్తారు. అయితే బంగాళదుంప తినడం వల్ల అనేక చెడు ప్రభావాలు కలుగుతాయని చెబుతున్నారు. బంగాళదుంపల్లో ఉండే పోషకాలు అధికంగా తీసుకుంటే మన ఆరోగ్యం పైన తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని అంటున్నారు. బంగాళాదుంపల్లో ఫుల్ పోషకాలు బంగాళదుంపలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఫైబర్, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ ఎ6 వంటి ఇతర ముఖ్యమైన పోషకాలు కూడా ఉంటాయి. ఇక వీటిని అధికంగా తీసుకోవడం చాలా హానికరం. ప్రతిరోజు బంగాళదుంప తినేవారు అనేక దుష్ప్రభావాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. బంగాళదుంపలు ఎక్కువగా తింటే ఒళ్ళు నొప్పులు, కాళ్ళు నొప్పులు వేధిస్తాయి. డయాబెటిస్ ఉన్నవారు బంగాళాదుంపలు తినకుండా ఉంటేనే మంచిది బంగాళదుంపల్లో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండటం వల్ల అవి రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడానికి దోహదం చేస్తాయి. ఇది డయాబెటిస్ ఉన్నవారికి ఇబ్బంది కలిగిస్తుంది. బ్లడ్ షుగర్ ను పెంచుతుంది. అందుకే డయాబెటిస్ ఉన్నవారు బంగాళదుంపలను తినకుండా ఉంటేనే మంచిది. ఇక బంగాళాదుంపలను తినడం వల్ల బరువు పెరిగే ప్రమాదం ఉంది. బంగాళదుంపలలో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. వీటిని తరచుగా తినడం వల్ల బరువు పెరుగుతారు. బంగాళాదుంపలతో జీర్ణ సమస్యలు ముఖ్యంగా వేయించిన, చీజ్ ఇతర పదార్థాలతో కలిపి తిన్న బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. కనుక వీటికి దూరంగా ఉంటేనే మంచిది . బంగాళదుంపలను ఎక్కువగా తినడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. కడుపు ఉబ్బరం, గ్యాస్ ఏర్పడి తీవ్రంగా ఇబ్బంది పడతారు. బంగాళదుంపలను అధికంగా తీసుకోవడం వల్ల పోషకాల అసమతుల్యత ఏర్పడుతుంది. బంగాళాదుంపలతో రక్తపోటు ప్రమాదం బంగాళదుంపలలో కొన్ని విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉన్నప్పటికీ వీటిలో మన శరీరానికి కావలసిన ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు లేవు కనుక ఎక్కువగా తింటే అనారోగ్యమే . ఇక ముఖ్యంగా బంగాళదుంపలను వేయించి తినడం, చిప్స్ తినడం ఏ మాత్రం మంచిది కాదు. ఇవి అధిక రక్తపోటుకు కారణం అవుతాయి. ముఖ్యంగా వేయించిన బంగాళదుంపలను తినడం చాలా ప్రమాదాలకు కారణం అవుతుంది.వీరు బంగాళాదుంపలకు దూరం ఉంటేనే బెస్ట్ కాబట్టి బంగాళదుంపలను ఎక్కువగా తినేవారు కాస్త తగ్గించుకుంటే మంచిది. డయాబెటిస్, బిపి వంటి అనారోగ్య సమస్యలు ఉన్నవారు వాటిని పూర్తిగా తినకుండా ఉంటేనే మంచిది. కీళ్ళ నొప్పులు వంటి సమస్యలు ఉన్నవారు కూడా బంగాళాదుంపలకు దూరంగా ఉండాలి.

# బొప్పాయితో ఈ సీడ్స్ కలిపి తీసుకుంటే మీ శక్తి రెట్టింపు.. రెచ్చిపోతారు ఇక!



ఆరోగ్యంపై శ్రద్ధ చూపే ప్రతి ఒక్కరికీ ప్రకృతి ఎన్నో అద్భుతమైన వరాలను అందిస్తోంది. అలాంటి వాటిలో బొప్పాయి , చియా విత్తనాలు ముఖ్యమైనవి. ఇవి రెండూ విడివిడిగా ఎన్నో పోషక విలువలను కలిగి ఉంటాయి. మరి ఈ రెండింటినీ కలిపి తీసుకుంటే మీ శరీరంలో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయో తెలుసా? ఇది నిజంగా ఒక అద్భుతమైన ఆరోగ్య కలయిక అని చెప్పవచ్చు! జీర్ణక్రియకు ఊతం: బొప్పాయిలో ఉండే పపైన్ అనే ఎంజైమ్ ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ఇక చియా విత్తనాల్లో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రంగా ఉంచడమే కాకుండా మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. ఈ రెండూ కలిసి మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, ఆహారం నుండి పోషకాలు బాగా గ్రహించబడేలా చేస్తాయి. కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు తగ్గిపోతాయి. శక్తిని పెంచే సహజ వనరు: ఉదయం బొప్పాయి , చియా విత్తనాలను కలిపి తీసుకుంటే రోజంతా మీకు కావాల్సిన శక్తి లభిస్తుంది. బొప్పాయిలో ఉండే సహజ చక్కెరలు తక్షణ శక్తినిస్తాయి. చియా విత్తనాల్లో ఉండే ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఆ శక్తిని ఎక్కువసేపు నిలబెడతాయి. దీంతో మీరు నీరసంగా అనిపించకుండా ఉత్సాహంగా ఉంటారు. బరువు తగ్గడానికి సహాయం: బరువు తగ్గాలనుకునే వారికి ఈ కలయిక ఒక గొప్ప వరం. చియా విత్తనాలు నీటిని పీల్చుకొని కడుపులో ఉబ్బినట్లుగా అనిపిస్తాయి. దీనివల్ల ఎక్కువసేపు ఆకలి వేయదు, మీరు తక్కువ ఆహారం తీసుకుంటారు. బొప్పాయిలో ఉండే తక్కువ కేలరీలు , ఫైబర్ బరువు నియంత్రణకు తోడ్పడతాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: చియా విత్తనాల్లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి సహాయపడతాయి. బొప్పాయిలో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఈ రెండూ కలిసి మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మ సౌందర్యానికి మెరుగు: బొప్పాయిలో విటమిన్ సి , యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించి యవ్వనంగా ఉంచడానికి సహాయపడతాయి. చియా విత్తనాల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు చర్మానికి తేమను అందించి కాంతివంతంగా చేస్తాయి. ఎముకలను దృఢంగా చేస్తుంది: చియా విత్తనాల్లో కాల్షియం, ఫాస్పరస్ , మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా చేయడానికి, ఎముకల సాంద్రతను పెంచడానికి సహాయపడతాయి. బొప్పాయిలో ఉండే విటమిన్ కె కూడా ఎముకల ఆరోగ్యానికి తోడ్పడుతుంది రోజూ తింటే మీ శక్తి రెట్టింపు! ఈ అద్భుతమైన ప్రయోజనాలను పొందడానికి బొప్పాయి ముక్కలను, నానబెట్టిన చియా విత్తనాలను కలిపి నేరుగా తీసుకోవచ్చు లేదా స్మూతీస్, సలాడ్లలో కలుపుకొని తినవచ్చు. కాబట్టి, మీ ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవడానికి బొప్పాయి, చియా విత్తనాలను మీ ఆహారంలో భాగంగా చేసుకోండి. ఇది మీ శరీరానికి అందించే ఒక అద్భుతమైన బహుమతి. అయితే, ఏదైనా కొత్త ఆహారాన్ని ప్రారంభించే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# వేసవిలో చర్మ సౌందర్యం కోసం చెయ్యాల్సిందిదే!!

వేసవికాలం రానే వచ్చింది. వేసవికాలం చెమట, చిరాకుతో చాలామంది ఇబ్బంది పడుతూ ఉంటారు. ఎండలో బయటకు వెళ్లి వచ్చినవారు చర్మ సమస్యలతో బాధపడుతూ ఉంటారు. అయితే వేసవికాలంలో ఎటువంటి చర్మ సమస్యలు వస్తాయి? చర్మ సంరక్షణ కోసం ఏం చేయాలి? వంటి అనేక వివరాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చర్మ సంరక్షణ కోసం ఇలా చెయ్యండి వేసవికాలంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు చర్మాన్ని కాపాడుకోవాలి అని భావించేవారు సూర్యుని ఎండకు నేరుగా గురికాకుండా ఉండాలి. బయటకు వెళ్ళినప్పుడు సన్ స్క్రీన్ లోషన్స్ ఉపయోగించాలి. క్యాప్, గొడుగు, సన్ గ్లాసెస్ వంటివి ధరించాలి. అంతేకాదు ఎండాకాలం చర్మ సంరక్షణ కోసం తరచూ నీటిని తాగాలి. శరీరం డిహైడ్రేట్ కాకుండా కాపాడుకోవాలి. వేసవికాలం చర్మాన్ని కాపాడుకోవాలంటే ఇవి తప్పనిసరి శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకుంటే చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ



ఆరోగ్యానికి తేలికపాటి మాయిశ్చరైజర్స్ ఉపయోగించాలి. చల్లని నీళ్లతో స్నానం చేయాలి. ఎండాకాలం రోజుకు రెండు సార్లు ముఖం కడుక్కోవాలి. చెమట ఎక్కువగా పడుతున్న వారు రోజుకు రెండుసార్లు స్నానం చేయాలి. వదులుగాను ఫ్రీగానూ ఉండే కాటన్ దుస్తులను ధరించాలి. ఇక ఎండాకాలంలో జిడ్డు,కారం ఉండే ఆహారాలకు దూరంగా ఉండాలి. ఈ ఆహారాలతో చర్మ సంరక్షణ విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. తాజా పండ్లను, కూరగాయలను ఎక్కువగా తీసుకోవాలి. ఇక రసాయనాలు ఎక్కువగా ఉండే సౌందర్య సాధనాలను ఉపయోగించకూడదు. చర్మానికి సరిపడే ఉత్పత్తులను మాత్రమే చర్మ సంరక్షణ కోసం వాడాలి. ఇక ఎండాకాలంలో ముఖం మీద వచ్చే మొటిమలను గిల్లటం, నొక్కటం వంటివి చేయకూడదు. అవి సెప్టిక్ అయ్యే ప్రమాదం ఉంటుంది.

# రక్తపోటును నియంత్రించే సూపర్ ఫుడ్ ఇదొక్కటే.. రోజూ తింటే మీ శక్తి రెట్టింపు!


సగ్గుబియ్యం.. చాలామందికి ఇష్టమైన ఆహారం. వీటిని పాయసం, కిచిడీ, వడలు వంటి వివిధ రకాల వంటకాల్లో ఉపయోగిస్తారు. సగ్గుబియ్యం చూడటానికి తెల్లగా గుండ్రంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో పిండి పదార్థాలు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. సగ్గుబియ్యం తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. శక్తిని పెంచుతుంది: సగ్గుబియ్యంలో పిండి పదార్థాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. శారీరక శ్రమ చేసేవారికి, క్రీడాకారులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. నీరసంగా అనిపించినప్పుడు సగ్గుబియ్యంతో చేసిన ఆహారం తీసుకోవడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. దీనిలో ఫైబర్ కూడా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం సమస్యతో బాధపడేవారికి ఇది ఒక మంచి ఆహారం. సగ్గుబియ్యం తేలికగా జీర్ణమవుతుంది. కాబట్టి కడుపు నొప్పి, అజీర్తి వంటి సమస్యలు ఉండవు. ం ఎముకలను బలంగా చేస్తుంది: సగ్గుబియ్యంలో కాల్షియం, ఐరన్ మరియు విటమిన్ కె వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా చేయడానికి సహాయపడతాయి.




పిల్లలకు, వృద్ధులకు ఇది చాలా మంచి ఆహారం. ఎముకల సాంద్రతను పెంచడానికి సగ్గుబియ్యం ఉపయోగపడుతుంది. దీనిలో కేలరీలు అధికంగా ఉంటాయి. బరువు పెరగాలనుకునే వారికి ఇది ఒక మంచి ఎంపిక. బలహీనంగా ఉన్నవారు సగ్గుబియ్యంతో చేసిన ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన బరువును పొందవచ్చు. రక్తపోటును నియంత్రిస్తుంది: సగ్గుబియ్యంలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అధిక రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఇది ఒక ఆరోగ్యకరమైన ఆహారం. ఇది రక్తనాళాలను వెడల్పు చేసి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. సగ్గుబియ్యంలో ఫోలిక్ యాసిడ్ ఉంటుంది. ఇది గర్భిణీ స్త్రీలకు చాలా అవసరం. ఇది పుట్టబోయే బిడ్డలో జన్యుపరమైన లోపాలను నివారిస్తుంది. గర్భిణీ స్త్రీలు సగ్గుబియ్యంతో చేసిన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు.

# ఈ అలవాట్లను మార్చుకోకపోతే.. డాక్టర్లు కూడా మిమ్మల్ని రక్షించలేరు!

బరువు పెరగడం అనేది చాలా మందిని వేధించే సమస్య. కొందరికి ఇది ఆరోగ్య సమస్యల కారణంగా సంభవించినప్పటికీ, ఎక్కువ మందికి వారి రోజువారీ అలవాట్లే ప్రధాన కారణం. మనం చేసే చిన్న చిన్న పొరపాట్లు, నిర్లక్ష్యంగా తీసుకునే ఆహారం, జీవనశైలిలో మార్పులు క్రమంగా మన బరువును పెంచుకుంటూ పోతాయి. ఈ బరువు పెంచే అలవాట్లను గుర్తిస్తే, మనం ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చు. జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్: మొదటగా ఆహారం విషయానికి వస్తే, చాలా మంది సమయం లేకపోవడం లేదా ఇతర కారణాల వల్ల సరైన ఆహారం తీసుకోరు. దీనికి బదులుగా జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ లేదా అధిక కేలరీలు ఉండే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకుంటారు. పిజ్జాలు, బర్గర్‌లు, ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహారాల్లో కేలరీలు, కొవ్వులు , చక్కెరలు అధికంగా ఉంటాయి. వీటిని తరచుగా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందకపోయినా, అధిక మొత్తంలో కేలరీలు మాత్రం చేరుతాయి. ఇది క్రమంగా బరువు పెరగడానికి దారితీస్తుంది.భోజనం చేసే వేళల్లో మార్పులు: తరువాత, చాలా మందికి భోజనం చేసే వేళలు కూడా సరిగా ఉండవు. ఒకరోజు ఉదయం 8 గంటలకు తింటే, మరోరోజు 11 గంటలకు తినడం వల్ల జీర్ణక్రియ వ్యవస్థ గందరగోళానికి గురవుతుంది. అంతేకాకుండా, చాలా మంది రాత్రిపూట ఆలస్యంగా భోజనం చేస్తారు. రాత్రిపూట జీర్ణక్రియ నెమ్మదిగా జరుగుతుంది కాబట్టి, ఆహారం సరిగ్గా జీర్ణం కాక కొవ్వుగా మారే అవకాశం ఉంది. నిద్రపోయే ముందు భారీగా తినడం కూడా బరువు పెరగడానికి ఒక ముఖ్య కారణం. శీతల పానీయాలు: ఇక పానీయాల విషయానికి వస్తే, చాలా మంది శీతల పానీయాలు, చక్కెర కలిపిన జ్యూస్‌లు , ఇతర తీపి పానీయాలను ఎక్కువగా తాగుతారు. వీటిలో కేలరీలు చాలా ఎక్కువగా ఉంటాయి, కానీ పోషక విలువలు మాత్రం శూన్యం. వీటిని తాగడం వల్ల కడుపు నిండిన భావన కలగదు, కానీ శరీరానికి మాత్రం అధిక మొత్తంలో చక్కెర చేరుతుంది. ఇది ఇన్సులిన్ నిరోధకతకు దారితీసి, బరువు పెరగడానికి కారణమవుతుంది. నీరు తక్కువగా తాగడం కూడా బరువు పెంచే అలవాట్లలో ఒకటి. నీరు జీవక్రియను మెరుగుపరచడానికి మరియు ఆకలిని నియంత్రించడానికి సహాయపడుతుంది. కాబట్టి, తగినంత నీరు తాగకపోతే శరీరం డీహైడ్రేషన్‌కు గురవ్వడమే కాకుండా, బరువు కూడా పెరిగే అవకాశం ఉంది. చాలా మంది శారీరక శ్రమ లేని జీవితాన్ని గడుపుతున్నారు. రోజంతా కూర్చొని పనిచేయడం, వ్యాయామం చేయకపోవడం వల్ల శరీరంలో కేలరీలు ఖర్చు కావు , కొవ్వు పేరుకుపోతుంది. టీవీ చూడటం లేదా మొబైల్‌తో గడపడం వంటి నిశ్చలమైన కార్యకలాపాలకు ఎక్కువ సమయం కేటాయించడం కూడా బరువు పెంచే అలవాటే. కనీసం రోజుకు 30 నిమిషాలైనా వ్యాయామం చేయడం లేదా నడవడం ఆరోగ్యానికి చాలా ముఖ్యం రోజూ తింటే మీ శక్తి రెట్టింపు! " నిద్రలేమి హార్మోన్ల సమతుల్యత: నిద్ర సరిగా పోకపోవడం కూడా బరువు పెరగడానికి ఒక కారణం. నిద్రలేమి హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తుంది, దీనివల్ల ఆకలి నియంత్రణ తప్పుతుంది మరియు ఎక్కువ తినాలనిపిస్తుంది. తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఒత్తిడి కూడా పెరుగుతుంది, ఇది కూడా బరువు పెరగడానికి దారితీస్తుంది. కాబట్టి, రోజుకు కనీసం 7-8 గంటలు నిద్రపోవడం చాలా అవసరం. అధిక ఒత్తిడి: ఒత్తిడి కూడా బరువు పెంచే ఒక ముఖ్యమైన అంశం. చాలా మంది ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఎక్కువగా తింటారు, ముఖ్యంగా తీపి మరియు కొవ్వు పదార్థాలను. దీన్నే "ఎమోషనల్ ఈటింగ్" అంటారు. ఒత్తిడి సమయంలో విడుదలయ్యే కార్టిసాల్ హార్మోన్ కూడా బరువు పెరగడానికి సహాయపడుతుంది. కాబట్టి, ఒత్తిడిని నిర్వహించడం మరియు ఆరోగ్యకరమైన మార్గాల్లో దానిని తగ్గించుకోవడం చాలా ముఖ్యం. ఈ బరువు పెంచే అలవాట్లను గుర్తించి, వాటిని క్రమంగా మార్చుకోవడం ద్వారా మనం ఆరోగ్యకరమైన బరువును కాపాడుకోవచ్చు మరియు అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, సరైన వేళలకు భోజనం చేయడం, తగినంత నీరు తాగడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం ఆరోగ్యకరమైన జీవితానికి పునాదులు. ఈ మంచి అలవాట్లను అలవర్చుకోవడం ద్వారా మీరు మీ బరువును నియంత్రించడమే కాకుండా, మరింత ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉంటారు.






# ఒకే ఫ్రేమ్ లో అమీర్, బన్నీ.. అంతా సెట్ అయిపోతుందా?



ఒకే ఫ్రేమ్ లో ఒకరి కన్నా ఎక్కువ మంది స్టార్ హీరోలు కనిపిస్తుంటే సినీ ప్రియులకు, అభిమానులకు పండుగే పండుగ. ఇప్పుడు అలాంటి ఫోటోనే సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ ఒకే ఫ్రేమ్ లో కనిపించారు. దీంతో ఆ పిక్ నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. తాజాగా అల్లు అర్జున్.. అమీర్ ఖాన్ ఆయన నివాసంలో కలిశారు. ముంబయి వెళ్లిన బన్నీ.. అమీర్ తో కాసేపు మాట్లాడినట్లు తెలుస్తోంది. ఆ సమయంలో దిగిన ఫోటోనే ఇప్పుడు ట్రెండింగ్ లో నిలిచింది. అదే సమయంలో కొత్త చర్చలకు దారి తీసింది. ఇద్దరూ కలిసి మూవీ ఏమైనా ప్లాన్ చేస్తున్నారా అని నెటిజన్లు క్వశ్చన్ చేస్తున్నారు. భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కు అడుగు పడినట్లు ఉందని కొందరు సినీ ప్రియులు అభిప్రాయపడుతున్నారు. ఆ సినిమాతో అల్లు అర్జున్ బాలీవుడ్ డెబ్యూ మూవీ చేస్తారని కూడా ఊహిస్తున్నారు. అయితే పుష్ప సిరీస్ చిత్రాలతో ఇప్పటికే అల్లు అర్జున్.. బీటౌన్ ను ఓ ఊపు ఊపేశారు. నెవ్వర్ బిఫోర్ రికార్డులను క్రియేట్ చేశారు. పుష్ప సీక్వెల్ తో అయితే ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తన ఫ్యాన్ బేస్ ను కూడా వేరే లెవెల్ లో పెంచుకున్నారు. ఇప్పుడు అమీర్ ఖాన్ బ్యానర్ లో అల్లు అర్జున్.. తన డైరెక్ట్ హిందీ మూవీ చేస్తారని ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. వాటిలో నిజమెంతో ఉందో తెలియదు కానీ.. నెట్టింట మాత్రం వైరల్ అవుతున్నాయి. అదే సమయంలో చాలా ఏళ్ల క్రితం అమీర్ ఖాన్ తో అల్లు అరవింద్ సినిమా చేసిన విషయం తెలిసిందే. ఆ సినిమా ఇప్పటికీ ఎవర్ గ్రీనే. ఆ సమయంలో అల్లు అర్జున్, అమీర్ ఖాన్ కు పరిచయం ఏర్పడింది. ఇద్దరి మధ్య మంచి సాన్నిహిత్యం ఉందట. అందులో భాగంగా ఇద్దరూ కలిసి ఉంటారని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా బన్నీ, అమీర్ మీట్.. ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. వారి కాంబోలో సినిమా సెట్ అయితే మాత్రం అటు ఆడియన్స్ కు.. ఇటు అల్లు అభిమానులకు పెద్ద పండుగ అనే చెప్పాలి. ఇప్పటికే పుష్ప సిరీస్ చిత్రాలతో ఓ రేంజ్ లో అలరించిన ఆయన.. ఇప్పుడు మరో పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఓకే చేసుకుంటే ఆనందానికి అవధులు ఉండవని చెప్పాలి. మరి చూడాలి ఏం జరుగుతుందో..

# దసరాకి వాళ్లు రెడీ అవుతున్నారా?



దసరా సీజన్ అంటే స్టార్ హీరోల సినిమాలు సహజం. ఇప్పటికే నటసింహ బాలకృష్ణ- మెగాస్టార్ చిరంజీవి దసరా బరిలో ఉన్నట్లు కనిపిస్తుంది. బాలయ్య 'అఖండ 2 శివతాండవం'తో విధ్వంసం సృష్టించడానికి రెడీ అవుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఆ సీజీన్ మిస్ కాకూడదని స్ట్రాంగ్ గా ఫిక్సై పని చేస్తుంది టీమ్. సరిగ్గా ఇదే సమయంలో చిరు 'విశ్వంభర' కూడా అదే సీజన్ ఎన్ క్యాష్ చేసుకోవాలని చూస్తుంది. ఎలాగూ ఆలస్యమైంది. కొన్ని నెలలు అగితే మంచి సీజన్ దొరుకుతుందని దసరా కోసం వెయిట్ చేస్తున్నట్లు ప్రచారంలో ఉంది. వీళ్లిద్దరితో పాటు తాజాగా మరో ముగ్గురు స్టార్ హీరోలు కూడా పోటీగా బరిలోకి దిగడానికి రెడీ అవుతున్నట్లు సమాచారం. ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శతకత్వంలో 'రాజాసాబ్' షూటింగ్ నత్తనడకన సాగు తున్న సంగతి తెలిసిందే. చిత్రీకరణ ముగింపు దశకు చేరుకన్న నేపథ్యంలో దసరా వరకూ పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసి రిలీజ్ చేస్తే బాగుంటుందనే ఆలోచనలో ఉన్నారుట యూవీ నిర్మాతలు. అలాగే కోలీవుడ్ స్టార్ ధనుష్ నటిస్తోన్న 'ఇడ్లీ కడై' ఇప్పటికే రిలీజ్ అవ్వాలి. కానీ అనివార్య కారణాలతో వాయిదా పడటంతో ధనుష్ కూడా దసరా అయితే బాగుంటుందని టీంతో డిస్కషన్స్ చేస్తున్నాడుట. అక్టోబర్ 1న రిలీజ్ చేస్తే బాగుంటుందని ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. అలాగే కన్నడ స్టార్ రిషబ్ శెట్టి స్వీయా దర్శకత్వంలో 'కాంతార చాప్టర్ 1' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని కూడా దసరాకే రిలీజ్ చేయాలని ఫిక్స్ అయ్యారట. గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2న రిలీజ్ చేయాలని ఆ తేదీని పరిశీలిస్తున్నారుట. బాలయ్య సినిమా తొలుత సెప్టెంబర్ అను కున్నారు. కానీ దసరా ముందు పెట్టుకుని సెప్టెంబర్ ఎందుకని పున పరిశీలించి దసరాకి ఫిక్సైనట్లు తెలుస్తోంది.

# సామ్- కీర్తి.. ఏడేళ్ల క్రితం మొదలైంది!

పరిశ్రమలో స్నేహాలు టెంపరరీ అని అంటారు కానీ, అందుకు భిన్నంగా గొప్ప స్నేహాన్ని కొనసాగించే నటీనటులు కూడా ఉన్నారు. 'మహానటి' చిత్రంలో కలిసి నటించిన కీర్తి సురేష్- సమంత మధ్య స్నేహం గురించి ఎంత చెప్పినా తక్కువే. సావిత్రి పాత్రలో తన అత్యుత్తమ నట ప్రదర్శనతో జాతీయ ఉత్తమ నటిగా అవార్డ్ అందుకున్న కీర్తి, అదే సినిమాలో జర్నలిస్టు పాత్రలో నటించిన సమంత ప్రదర్శనపైనా ప్రశంసలు కురిపించింది. ఇక సమంత, కీర్తి స్నేహం ఏడేళ్లుగా కొనసాగుతోంది. ఆ ఇద్దరూ ఒకరి సినిమాల్ని ఒకరు ప్రమోట్ చేస్తారు. బర్త్ డేలు, వెడ్డింగ్ డేలు, ఇతర ఈవెంట్లను కలిసి సెలబ్రేట్ చేసుకున్న సందర్భాలున్నాయి. కొత్త సంవత్సర వేడుకల కోసం విదేశాలలో మీట్ అండ్ గ్రీట్ లను ఆస్వాధించారు. అదంతా సరే కానీ, ఇప్పుడు కీర్తి సురేష్ తన బెస్ట్ ఫ్రెండ్ సమంతకు విషెస్ చెప్పిన తీరు అందరి దృష్టిని ఆకర్షించింది. కీర్తి ఎర్రచీరలో అదిరిపోయే స్టెప్పులు వేస్తూ, ఫేస్ బుక్ లో ఒక వీడియోని షేర్ చేసింది. ఈ వీడియోతో పాటు సమంత నిర్మాణ సంస్థ 'ట్రలాలా మూవింగ్ పిక్చర్స్'కి శుభాకాంక్షలు తెలిపింది. ఈ బ్యానర్ లో శుభం సినిమా గొప్ప విజయం సాధించాలని ఆకాంక్షించింది. ఏడేళ్ల క్రితం 'మహానటి' స్పెషల్ మూవీ రిలీజైన సమయంలోనే సమంత సొంత బ్యానర్ ప్రారంభించి తొలి అడుగు వేసిందని కూడా కీర్తి గుర్తు చేసింది. నాటి సెలబ్రేషన్ ఇంకా తన మనసులో అలాగే గుర్తుండిపోయిందని కూడా అద్భుతమైన స్టెప్పులు



వేస్తూ స్పెషల్ వీడియో ద్వారా గుర్తు చేసింది. కీర్తి విషెస్ కి బెస్ట్ ఫ్రెండ్ సమంత స్పందించాల్సి ఉంది. కీర్తి సురేష్ ఇటీవలే తన స్నేహితుడిని పెళ్లాడి లైఫ్ లో సెటిలైన సంగతి తెలిసిందే. పెళ్లి తరవాతా నటనలో కొనసాగుతోంది. సమంత, నాగచైతన్యతో బ్రేకప్ తర్వాత తన కెరీర్ జర్నీని కొనసాగిస్తోంది. నటిగా, నిర్మాతగా తన ప్రయత్నాల్లో తాను ఉంది. నిర్మాతగా ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ అభివృద్ధి కోసం ప్రణాళికలు రచిస్తోంది. నిర్మాతగా తొలి మూవీ శుభం ఈనెల 9న విడుదలకు సిద్ధమైన సంగతి తెలిసిందే.

# హరిహర వీరమల్లు.. ఈ రిలీజ్ డేట్ ఫిక్స్ అయినట్లే!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమా షూటింగ్ ఆలస్యం గత కొన్నేళ్లుగా అభిమానులను నిరాశపరిచింది. 2020లో మొదలైన ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా, కోవిడ్ మహమ్మారి, పవన్ రాజకీయ బాధ్యతల కారణంగా ఎన్నోసార్లు వాయిదా పడింది. ఈ సినిమా కోసం ఫ్యాన్స్ ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నారు. క్రిష్ జగర్లమూడి, జ్యోతి కృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం 17వ శతాబ్దం మొఘల్ సామ్రాజ్య



నేపథ్యంలో సాగుతుంది. ఫైనల్ గా ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన షెడ్యూల్‌లో పవన్ కళ్యాణ్ తన షూటింగ్‌ను పూర్తి చేశాడు. ఐదు రోజుల్లో ముగియాల్సిన వర్క్‌ను కేవలం రెండు రోజుల్లోనే ఫినిష్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఈ వేగంతో సినిమా నిర్మాణం ముగిసినట్లు టీమ్ ప్రకటించింది. ఈ సినిమా కోసం ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తుండగా, నిధి అగర్వాల్, బాబీ డియోల్, నర్గీస్ ఫాఖ్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏదేమైనా ఫైనల్ గా షూటింగ్ వార్త అభిమానుల్లో జోష్ నింపింది. మొదట సినిమాను సమ్మర్ మధ్యలోనే రిలీజ్ చేయాలని మేకర్స్ అనుకున్నారు. మే 9న రిలీజ్ చేయాలని ప్లాన్ చేసినా, అది కుదరలేదు. ఆ తర్వాత మే 30న రిలీజ్ చేయాలని భావించినా, ఆ డేట్ కూడా వర్కవుట్ కాలేదు. ఇప్పుడు జూన్‌లో కచ్చితంగా రిలీజ్ చేయాలని టీమ్ ఫిక్స్ అయింది. ఈ సినిమా సమ్మర్ ఎండింగ్ లో అభిమానులకు పెద్ద ట్రీట్‌గా నిలవనుంది. ప్రస్తుతం నిర్మాత ఎ.ఎం. రత్నం ప్లాన్ ప్రకారం, సినిమా రిలీజ్ డేట్ జూన్ 12గా ఫిక్స్ అయినట్లు సమాచారం. ఇదివరకే ఎప్పటికప్పుడు పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఫినిష్ చేసిన టీమ్, ఇప్పుడు పవన్ డబ్బింగ్ చెప్పే పనిని పూర్తి చేస్తే, జెట్ స్పీడ్‌లో మిగతా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా ఫినిష్ అవుతుందని అంటున్నారు. ఈ సినిమా కోసం భారీ సెట్స్, ఎఈచీ వర్క్ ఆడియన్స్‌ను ఆకర్షించేలా ఉంటాయట. రానున్న రోజుల్లో సినిమా ప్రమోషన్స్ జోరుగా సాగనున్నాయి. కొత్త సాంగ్స్, మరికొన్ని టీజర్స్, రెండు ట్రైలర్స్‌తో ప్రమోషనల్ ప్లాన్ కొనసాగనుంది. ఈ సినిమా పవన్ ఫ్యాన్స్‌కు జూన్ 12న పెద్ద పండగ కాబోతుంది.



# జెట్ స్పీడ్ లోనే రవితేజ న్యూ కాంబో!

మాస్ మహారాజ్ రవితేజ ఎప్పుడూ కూడా వైవిధ్యమైన కథలతో అభిమానులను అలరించేందుకు ప్రయత్నిస్తాడు. 'క్రాక్', 'ధమాకా' సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్న రవితేజ, తన స్టైల్‌లో మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్స్‌తో బాక్సాఫీస్ షేక్ చేశాడు. కానీ, ఈ మధ్య కొన్ని సినిమాలు అతని ఇమేజ్‌కు తగ్గట్టుగా లేకపోవడంతో డిజాస్టర్స్‌గా మిగిలాయి. 'రావనసుర', 'టైగర్ నాగేశ్వరరావు', 'ఈగల్', 'మిస్టర్ బచ్చన్' సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. ఈ నేపథ్యంలో రవితేజ తన కొత్త సినిమాలతో మళ్లీ ఫామ్‌లోకి రావాలని చూస్తున్నాడు. ప్రస్తుతం రవితేజ 'మాస్ జాతర' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ సినిమా రవితేజ ఇమేజ్‌కు తగ్గట్టుగా మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సినిమా ఈ ఏడాది చివర్లో రిలీజ్ కానుంది. ఈ సినిమాతో రవితేజ మళ్లీ బాక్సాఫీస్ వద్ద సందడి చేయాలని అభిమానులు ఆశిస్తున్నారు. మాస్ జాతర సినిమా తర్వాత రవితేజ కొత్త ప్రాజెక్ట్‌తో అభిమానులను అలరించడానికి సిద్ధమవుతున్నాడు. లేటెస్ట్ అప్డేట్ ప్రకారం, రవితేజ కిషోర్ తిరుమలతో ఓ కొత్త సినిమా స్టార్ట్ చేయబోతున్నాడు. ఈ సినిమా షూటింగ్ జూన్ 3, 2025 నుంచి మొదలవుతుందని టాక్. ఈ ప్రాజెక్టుని కూడా మాస్ రాజా జెట్ స్పెస్ లోనే ఫినిష్ చేసి వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రిలీజ్ చేయాలని చూస్తున్నారట. ఇక 'చిత్రలహరి', 'రెడ్' సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న కిషోర్ తిరుమల, ఈ సినిమాలో రవితేజతో ఓ ఫుల్ ఎంటర్‌టైనర్‌ను తీసుకొస్తున్నాడు. ఈ సినిమాకు కూడా భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. ఈ కాంబో అభిమానులకు మంచి ట్రీట్ ఇవ్వనుందని అంటున్నారు. సినిమా కథ వివరాలు ఇంకా బయటకు రాలేదు, కానీ ఇది రవితేజ స్టైల్‌లో మాస్, కామెడీ, యాక్షన్ ఎలిమెంట్స్‌తో నిండి ఉంటుందని టాక్. ఈ సినిమా కోసం రవితేజ ఓ కొత్త లుక్‌లో కనిపించనున్నాడని, కిషోర్ తిరుమల అతని ఎనర్జీని సరైన విధంగా వాడుకునేలా స్క్రిప్ట్ రెడీ చేశాడని సమాచారం. ఈ సినిమా రవితేజ ఇమేజ్‌ను మళ్లీ బూస్ట్ చేసే అవకాశం ఉందని అభిమానులు ఆశిస్తున్నారు. మొత్తంగా, రవితేజ గత డిజాస్టర్స్ నుంచి బౌన్స్ బ్యాక్ అవ్వాలని చూస్తున్నాడు.



# కూలిపోయిన వాటర్ ట్యాంక్ ను పరిశీలించిన వైస్సార్సీపీ నాయకులు


## ట్యాంకును నిర్మించిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి



మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం మండల కేంద్రంలోని రాఘవేంద్ర నగర్ చివరి భాగంలో ఉన్న వాటర్ ట్యాంక్ బుధవారం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. అయితే టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి , ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మాజీ సభ్యుడు మల్లికార్జున, వీరారెడ్డి ప్రదేశాన్ని కి కూలిపోయిన ట్యాంకు ను పరిశీలించారు. అనంతరం ఏఈ వెంకట్రాముడు తో మాట్లాడగా 2017లో నిర్మాణం చేపట్టగా గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉండటం ఇటీవల ట్యాంకు కు వాటర్ సప్లయ్ ట్రైరన్ చేయడం వల్ల కూలిపోయిందని ఏఈ వెంకట్రాముడు వివరించారు. ట్యాంక్ నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు.

మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్.శ్రీకాకుళం(విజయ సారథి):బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మరియు ఈడబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు శంకర్ గారు ప్రారంభించారు.మహిళల ఆర్థిక ఎదుగుదలే కూటమి ప్రభుత్వం లక్ష్యం. శ్రీకాకుళం నియోజకవర్గం సింగపురం కేంద్రంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ ఎమ్మెల్యే శంకర్ గారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఇది గొప్ప అవకాశం అని అన్నారు.మూడు నెలల పాటు శిక్షణ పొందిన తర్వాత ఉచితంగా కుట్టు మిషన్లు అందించబడతాయి.అనంతరం మహిళలు టీం సభ్యులుగా ఏర్పడి పారిశ్రామికంగా అభివృద్ధి చెందవచ్చు" అని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం 90 రోజుల పాటు కొనసాగుతుంది.రోజుకు నాలుగు గంటల పాటు టైలరింగ్ శిక్షణ అందించనున్నారు.శిక్షణ పూర్తి చేసిన మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా ఇవ్వనున్నారు.ఈ పథకం ద్వారా మహిళలు స్వయం ఉపాధిని పొందడమే కాకుండా, వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి ఆర్థికంగా స్థిరపడవచ్చని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళలతో పాటు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు



శ్రీశైలం(విజయ సారథి):లోకకల్యాణం కోసం దేవస్థానం బుధవారం సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి)విశేషపూజలను నిర్వహిస్తోంది.ఆల ంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది.కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది.కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించ బడుతుంది .తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

# పైనికదాడలపై హర్షం

సికింద్రాబాద్ పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై భారత ఆర్మీ దాడి చేసి గట్టిగా బుద్ధి చెప్పిందని సికింద్రాబాద్ లోని యువకులు సంబరాలు జరుపుకున్నారు.పార్టీలకతీతంగా యువకులంతా ఏకమై త్రివర్ణ పతాకాలతో సీతాఫలమండిలో ర్యాలీ నిర్వహించి, మిఠాయిలు తినిపించుకుంటూ జయజయ ధ్వానాలు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది భాస్కర గిరి మాట్లాడుతూ ఆపరేషన్ సింధూరం పేరిట ఈ రోజు తెల్లవారుజామున 2గంటల ప్రాంతంలో మన భారత ఆర్మీ పాకిస్థాన్ లోని 9ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి 80మంది ఉగ్రవాదులను మట్టుబెట్టిందని తెలిపారు.

# బిసిల పేరుతో బహిరంగ దోపిడీ..

## మంత్రాలయం నియోజకవర్గ బిసి విభాగపు అధ్యక్షులు నాడిగేని నాగరాజు





మంత్రాలయం(విజయ సారథి):ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బిసిల పేరుతో బహిరంగ దోపిడీ పాల్పడుతుందని మంత్రాలయం నియోజకవర్గ వైఎస్సార్సీపీ బిసి విభాగపు అధ్యక్షులు నాడిగేని నాగరాజు విమర్శించారు.గురువారం కోసిగి తాహశీల్దార్ కార్యాలయం నందు మండల ఉపాధ్యక్షులు ముకుంద కృష్ణమూర్తి, వైఎస్సార్సీపీ వాలింటీర్ల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్,జిల్లా ఆర్టిఐ విభాగం కార్యదర్శి ప్రతాప్, మండల కార్యదర్శులు బుళ్ళి నరసింహులు,బండ్ల గోవిందు, నాడిగేని వీరేష్ తదితరుల బిసి నాయకులతో కలిసి వినతి పత్రాన్ని తాహశీల్దార్ రుద్ర గౌడ్ కి యన్ నాగరాజు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాష్ట్రంలో బిసి మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ,శిక్షణ కోసం ప్రభుత్వం దాదాపు 230కోట్ల రూపాయలను కేటాయించిందని,తమ అనుకూల కాంట్రాక్టర్లల ద్వారా బారీ దోపిడీకి పన్నాగం పన్నుతోందని వారు ఆరోపించారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మంది మహిళలకు 50రోజుల పాటు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించిందని,శిక్షణకు హాజరైన ప్రతి బిసి మహిళకు 3వేల రూపాయలు స్టైఫండ్ గా ఇస్తూ,శిక్షణ అనంతరం కుట్టు మిషన్ ఉచితంగా అందజేసేలా కార్యాచరణ రూపొందించారని వారు తెలిపారు.ఇందుకోసం ప్రభుత్వం ఒక్కొక్క మహిళకు 23వేల రూపాయలు వెచ్చిస్తున్నట్లు ప్రభుత్వం తెలుపుతుంటే, స్టైఫండ్, ఉచితంగా అందించే కుట్టు మిషన్ పోను మిగిలిన డబ్బులు నొక్కేశారని వారు ఆరోపించారు.

# మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్



శ్రీకాకుళం(విజయ సారథి):బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మరియు ఈడబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు శంకర్ గారు ప్రారంభించారు.మహిళల ఆర్థిక ఎదుగుదలే కూటమి ప్రభుత్వం లక్ష్యం. శ్రీకాకుళం నియోజకవర్గం సింగపురం కేంద్రంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ ఎమ్మెల్యే శంకర్ గారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఇది గొప్ప అవకాశం అని అన్నారు.మూడు నెలల పాటు శిక్షణ పొందిన తర్వాత ఉచితంగా కుట్టు మిషన్లు అందించబడతాయి.అనంతరం మహిళలు టీం సభ్యులుగా ఏర్పడి పారిశ్రామికంగా అభివృద్ధి చెందవచ్చు" అని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం 90 రోజుల పాటు కొనసాగుతుంది.రోజుకు నాలుగు గంటల పాటు టైలరింగ్ శిక్షణ అందించనున్నారు.శిక్షణ పూర్తి చేసిన మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా ఇవ్వనున్నారు.ఈ పథకం ద్వారా మహిళలు స్వయం ఉపాధిని పొందడమే కాకుండా, వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి ఆర్థికంగా స్థిరపడవచ్చని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళలతో పాటు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు వరల్డ్ రెడ్ క్రాస్ దినోత్సవం




యుద్ధాలు లేదా ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు తీవ్రంగా నష్టపోయిన వారిని ఆదుకుని వారికి ఆసరాగా నిలవడం కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన సంస్థే "రెడ్‌క్రాస్ సొసైటీ". ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇలాంటి సేవా సంస్థలన్నింటిలోకీ అతి పెద్దది.

1895వ సంవత్సరంలో ఫ్రాంకో-సార్డియన్ కూటమికి, ఆస్ట్రియా సామ్రాజ్యవాద సైనిక దళాలకు మధ్య జరిగిన యుద్ధంలో దాదాపు 40 వేలమంది సైనికులు అసువులు బాయగా, వేలాది మంది గాయపడ్డారు. ఈ యుద్ధంలో గాయపడ్డ క్షతగాత్రులను ఆదుకుని, వారికి సేవలందించేందుకు అప్పట్లో స్విట్జర్లాండ్‌కు చెందిన హెన్రీ డునాంట్ అనే వ్యక్తి ముందుకొచ్చాడు. ఆ సంఘటన తరువాత... తానే ఇలాంటి వారికోసం ఓ సేవాసంస్థను ఎందుకు స్థాపించకూడదని ఆలోచనలో పడ్డాడు హెన్రీ డునాంట్. అతని ఆలోచనల ఫలితంగా ఏర్పడిన సంస్థే ఈ రెడ్‌క్రాస్ ఇంటర్నేషనల్ సొసైటీ. అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాటైన ఈ సంస్థ ఇప్పుడు దాదాపు అన్నిరకాల సేవా కార్యకలాపాలను నిర్వహిస్తోంది. స్విడ్జర్లాండ్ దేశపు జాతీయ జెండాలోని ఎర్రని బ్యాక్‌గ్రౌండ్‌లో తెల్లని క్రాస్ ఉంటుంది. దానిని తారుమారు చేసి తెల్లని బ్యాగ్రౌండ్‌లో ఎర్రని క్రాస్‌ను లోగోగా ఏర్పరిచాడు. 8-5-1812న జన్మించిన హెన్రీ డ్యూనెన్ట్ గౌరవార్థం ప్రతి సంవత్సరం మే 8న ప్రపంచవ్యాప్తంగా రెడ్ క్రాస్ దినోత్సవం జరుపుకుంటారు. 1901 లో ఈయనకు నోబెల్ బహుమతి లభించింది.

× మే 8 న రెడ్‌క్రాస్ దినం జరుపుకొనుటకు కారణం--రెడ్‌క్రాస్ వ్యవస్థాపకుడు హెన్రీ డ్యూనాంట్ జన్మదినం.

× మే 8 న రెడ్‌క్రాస్ దినంగా జరపాలని ఏ సంవత్సరంలో నిర్ణయించారు--1938.

× రెడ్‌క్రాస్ సంస్థ ఏ సం.లో స్థాపించబడింది--1863.

× రెడ్‌క్రాస్ సంస్థ ఇప్పటి వరకు ఎన్నిసార్లు నోబెల్ శాంతిబహుమతిని గెలుచుకుంది--3 సార్లు (1917, 44, 63).


× రెడ్‌క్రాస్ సంస్థను హెన్రీ డ్యూనాంట్ ఏ నగరంలో స్థాపించారు--జెనీవా.

× రెడ్‌క్రాస్ పతాకం ఏ దేశ పతాకాన్ని పోలి ఉంటుంది--స్విట్జర్లాండ్ (కేవలం రంగులు మాత్రమే తారుమారు).

× రెడ్‌క్రాస్ సంస్థ వ్యవస్థాపకుడు హెన్రీ డ్యూనాంట్ ఏ దేశస్థుడు--స్విట్జర్లాండ్.

× హెన్రీ డ్యూనాండ్‌కు ఏ సం.లో నోబెల్ శాంతి బహుమతి లభించింది--1901 (తొలి నోబెల్ శాంతి బహుమతి).

# ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు



శ్రీశైలం(విజయ సారథి):లోకకల్యాణం కోసం దేవస్థానం బుధవారం సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి)విశేషపూజలను నిర్వహిస్తో యప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది.కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది.కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

# సాంస్కృతిక కార్యక్రమాలు




శ్రీశైలం(విజయ సారథి):దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) బుధవారం విభూది లోవరాజు మరియు వారి బృందం, రాజమండ్రి వారిచే దక్షయజ్ఞం అనే అంశంపై బుర్రకథ కార్యక్రమం ఏర్పాటు చేయబడిందిఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమానికి సహాయకులుగా శ్రీ విభూతి శ్రీనివాసరాజు, వి.శాంతరామ్ సహకారాన్ని అందించనున్నారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

# అందాల పోటీలకు భాగ్యనగరం ముస్తాబు

హైదరాబాద్, మే 7, మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ రెడీ అయింది. ప్రపంచ సుందరీమణులు ఒక్కొక్కరుగా హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రస్తుతం సందడిగా మారింది, వివిధ దేశాల నుంచి అందాల పోటీదారులు ఇక్కడ దిగుతున్నారు. విదేశీ ప్రతినిధులకు తెలంగాణ సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికేందుకు రాష్ట్ర పర్యాటక శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. విమానాశ్రయంలో ప్రత్యేక లాంజ్‌లు, సమాచారం అందించేందుకు హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయబడ్డాయి. తెలంగాణ పర్యాటక ప్రాంతాలు, సంస్కృతి, ప్రత్యేక చిహ్నాలతో కూడిన స్వాగత తోరణాలు ప్రయాణికులను ఆకట్టుకుంటున్నాయి.. అటు.. మిస్ వరల్డ్ పోటీలపై అధికార, విపక్షాల మధ్య మాటలయుద్ధం కాక రేపుతోంది. ఈ క్రమంలో.. మంత్రి జూపల్లి కృష్ణారావు విపక్షాల విమర్శలపై స్పందించారు. తెలంగాణకు పెట్టుబడులు ఆకర్షించేందుకే మిస్ వరల్డ్ పోటీలు.. అంటూ.. అందాల పోటీలపై విపక్షాల కామెంట్స్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు కౌంటర్ ఇచ్చారు.పెట్టుబడుల సంగతి ఎలా ఉన్నా.. హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీల సందడి మాత్రం షురూ అయింది. మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇచ్చేందుకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఇప్పటికే సుమారు 90 మంది పోటీదారులు హైదరాబాద్ చేరుకున్నారు. వారిలో మిస్ బ్రెజిల్ జెస్సికా స్కాండుజ్ పెడ్రోసో, మిస్ సౌత్ ఆఫ్రికా జోయాలిజే జాన్సన్‌వాన్ రెన్స్‌బర్గ్ వంటి వారు ఉన్నారు. పర్యాటక శాఖ అధికారులు వీరికి విమానాశ్రయంలో సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, అనంతరం వారిని బస ఏర్పాటు చేసిన హోటళ్లకు తరలించారు.ఈ మిస్ వరల్డ్ పోటీల్లో పాకిస్తాన్ కూడా ప్రాతినిధ్యం వహిస్తోంది. మిస్ పాకిస్తాన్ కూడా ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్నట్లు సమాచారం. ప్రపంచ సుందరీమణులతో హైదరాబాద్ కళకళలాడుతోంది, అంతర్జాతీయ స్థాయిలో నగరం ప్రతిష్టను పెంచే ఈవెంట్‌కు అంతా సిద్ధమైంది.

# శ్రీశైల ద్వార క్షేత్రాలలో ప్రత్యేక పూజలు



శ్రీశైలం(విజయ సారథి):లోక కల్యాణం కోసం దేవస్థానం గురువారం నుండి ఆదివారం వరకు అనగా 4 రోజులపాటు శ్రీశైల ద్వారాక్షేత్రాలలో అక్కడి అధిదేవతలకు ప్రత్యేక పూజలను నిర్వహించనున్నది."చతుర్ద్వార అర్చన"గా పిలువబడే ఈ కార్యక్రమంలో ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి నుండి ఆయా ద్వారక్షేత్రాలలో ప్రత్యేక పూజలను జరిపించిన తరువాత చివరి రోజున అనగా సోమవారం శ్రీశైలంలో శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలను జరిపించడంసంప్రదాయంగా వస్తోంది. ఈ కార్యక్రమాన్ని గిరిప్రదక్షిణ అనే పేరుతో కూడా పిలుస్తారు.ఈ అర్చనలలో ప్రతి ఆలయంలోను శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వకరుద్రాభిషేకం, శ్రీ అమ్మవారికి సహస్రనామార్చన జరిపించబడుతాయి.ఈ విశేష కైంకర్యంలో శ్రీశైల దేవస్థానం తరుపున ప్రతీ ఆలయంలోను అక్కడ అధిదేవతలకు వస్త్రాలు సమర్పించబడుతాయి. అదే విధంగా ప్రతీ ఆలయంలోను అర్చక సత్కారం చేయబడుతుంది. ఈ సత్కార కార్యక్రమంలో ఆయా ఆలయాలలోని ప్రధాన అర్చకులకు, ఉపప్రధానార్చకులకు దేవస్థానం తరుపున వస్త్రాలు, శ్రీ స్వామిఅమ్మవార్ల ప్రసాదాలు మరియు సంభావన అందజేయబడుతాయి.ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీశైలక్షేత్ర తూర్పుద్వారమైన ప్రకాశం జిల్లాలోని త్రిపురాంతకంలోనూ శుక్రవారం దక్షిణ ద్వారమైన కడప జిల్లాలోని సిద్ధవటంలోనూ శనివారం పశ్చిమద్వారమైన తెలంగాణా రాష్ట్ర జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపురంలోనూ, ఆదివారం నాగర్ కర్నూలు జిల్లాలోని ఉత్తరద్వారమైన ఉమామహేశ్వరంలో పూజలను నిర్వహించడం జరుగుతుంది.చివరగా సోమవారం ఈ దేవస్థానములో శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా విశేషపూజలు జరుగుతాయి.శ్రీశైలానికి నేరుగా రోడ్డుమార్గం లేని పూర్వపు రోజులలో ఈ నాలుగు క్షేత్రాల మీదుగా భక్తులు శ్రీశైలాన్ని చేరుకోవడంతో ఈ నాలుగు క్షేత్రాలు శ్రీశైల ద్వార క్షేత్రాలుగా ప్రసిద్ధికెక్కాయి.

# దళిత జనబాంధవుడు,దామోదరం సంజీవయ్య

## సిటీ అధ్యక్షులు అధ్యక్షులు షేక్ జిలాని భాష



కర్నూలు(విజయ సారథి):దళిత జనబాంధవుడు దామోదరం సంజీవయ్య గారని కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష అభిప్రాయపడ్డారు. దామోదరం సంజీవయ్య నలుగురు ప్రధానమంత్రుల క్యాబినెట్లో మంత్రిగాను, రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగాను, రాష్ట్ర ముఖ్యమంత్రిగా అత్యున్నత పదవులు అలంకరించారని ఆయన ఎలాంటి ఆస్తులు సంపాదించలేదని అలాంటి మహోన్నత వ్యక్తి మన కర్నూలు జిల్లాలో జన్మించడం మనకు ఎంతో గర్వకారణమని జిలాని భాష ద్వారా అభిప్రాయపడ్డారు. ముందుగా శ్రీ దామోదరం సంజీవయ్య గారి 53 వ వర్ధంతి సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో దామోదరం సంజీవయ్య గారి చిత్ర పటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం ముందు గల దామోదరం సంజీవయ్య గారి కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు, కోడుమూరు కోఆర్డినేటర్ అనంత రత్నం మాదిగ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సీ బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, జిల్లా మహిళ కాంగ్రెస్ ఎస్ ప్రమీల, ఏ వెంకట సుజాత కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుభాన్, జి వెంకటస్వామి, షేక్ రియాజుద్దీన్, ఈ లాజరస్, సయ్యద్ ఖాద్రి పాష, సయ్యద్ నవీద్, అబ్దుల్ హై, డబ్ల్యూ సత్యరాజు, ఏం సౌలురాజు, బి సుబ్రహ్మణ్యం, బిటి స్వామి, ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ ఆర్ ప్రతాప్, డి సంజీవయ్య, దస్తగిరి మొదలగువారు పాల్గొన్నారు.

# ఉద్రిక్తతలను తగ్గించేందుకు మేం సిద్ధం: పాక్ రక్షణ మంత్రి ఆసిఫ్

ఇస్లామాబాద్: భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తలను తగ్గించేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉన్నట్లు ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తెలిపారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితి నుంచి బయటపడాలని భారత్ ఆశిస్తే, ఆ దిశగా చర్యలు చేపడుతామని ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో పాటు పీవోకే లోని ఉగ్ర స్థావరాలను భారత్ నేలమట్టం చేసిన తర్వాత ఖవాజా స్పందించారు. బ్లూమ్‌బర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పాకిస్థాన్ విద్వేషాన్ని ఉసి గొల్పదని, కానీ ఒకవేళ రెచ్చగొడితే మాత్రం బదులిస్తామని ఆయన అన్నారు. భారత్‌పై ఎటువంటి చర్యలు తీసుకోబమని గత రెండు వారాల నుంచి స్పష్టం చేస్తున్నామని , ఒకవేళ తమపై దాడి జరిగితే మాత్రం, ప్రతిస్పందిస్తామని ఆయన అన్నారు.

# లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం(విజయ సారథి)రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. బుధవారం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలోనున్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆయా శాఖల జిల్లా అధికారులతో ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమానికి గ్రామస్తులు, కార్యకర్తలు, ఆయకట్టుదారులు, అందరూ కలిసి 3,000 మంది హాజరయ్యేలా చూడాలని, ఇందుకోసం మొబులైజేషన్ చేయాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని, అన్నిచోట్ల శుభ్రంగా ఉండాలని, ఎక్కడ ప్లాస్టిక్ పేపర్లు ఉండకుండా చూసుకోవాలని డిపిఓని ఆదేశించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద షామియానా ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా వేదిక సభ వద్ద ప్రతి బ్లాక్ లోను ఒక విఆర్ఓ ఉండాలన్నారు. వీఐపీలకు భోజనం ఏర్పాటు, కార్యక్రమానికి హాజరయ్యే అధికారులకు, పోలీసులకు, గ్రామస్తులకు భోజనం ఏర్పాట్లు చేయాలని సూచించారు. హెలిప్యాడ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక గది, సీఎం కార్యదర్శికి ఒక గది ఏర్పాటు చేయాలని, అక్కడ స్నాక్స్, నీళ్లు, అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. మెనూ చక్కగా ఉండాలని, అందరికీ మంచి భోజనం అందజేయాలన్నారు. బంగారు కుంటుంభంకు సంబంధించిన లబ్ధిదారుల గుర్తింపును పూర్తి చేయాలని, వారికి జీరో పావర్టీ పి4 బంగారు కుంటుంభం గురించి అవగాహన కల్పించాలని, ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టాలని సర్పంచ్, ఎంపీడీవోను ఆదేశించారు. హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను కూడా గుర్తించాలన్నారు. వాహనాల పార్కింగ్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు జాగ్రత్తగా చేపట్టాలన్నారు.అనంతరం ఛాయాపురం గ్రామంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పర్యటించి, జీరో పావర్టీ పి4 బంగారు కుంటుంభంకు సంబంధించి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలు ఆరా తీశారు. గ్రామంలోని మహేశ్వరి, కె.బాలు, బోయ రాఘవ, టి.రంగనాయకులు ఇళ్ల వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులు, ఆదాయ వనరులు, వృత్తి, భూమి, ఎలాంటి లబ్ధి పొందారు, ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం కావాలని కోరుకుంటున్నారు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో బంగారు కుంటుంభంకు సంబంధించి లబ్ధిదారుల గుర్తింపు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఆర్ఓ ఏ.మాలోల, జడ్పీ సీఈవో రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిఎల్డివోలు లలితబాయి, విజయలక్ష్మి, డిఆర్డిఏ పిడి మరియు సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణ చౌదరి, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డ్వామా పిడి సలీమ్ భాష, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎక్కడా నీటి ఎద్దడి తలెత్తకూడదు..!!

## డ్వామా అనుబంధ శాఖల అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




కడప(విజయ సారథి):వేసవిలో జిల్లాలో ఎక్కడా నీటి ఎద్దడి పరిస్థితులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి డ్వామా, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ఎంజీఎన్ఆర్ఈజిఎస్ ద్వారా జిల్లాలో చేపడుతున్న వివిధ కాల పనుల పురోగతిపై జేసీ అదితిసింగ్ తో కలిసి... జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి డ్వామా, అనుబంధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సీజన్ లో జిల్లాలో ఎక్కడా నీటికొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పెంపుడు జీవాలకు ఎలాంటి తాగునీటికొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఫారం పాండ్లు, ఇంకుడు గుంతలు, స్టార్మ్, రైన్ వాటర్ హార్వేస్టింగ్ నిర్మాణాల ద్వారా.. సమీప నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటూ.. వ్యవసాయ, ఉద్యాన పంటల సాగుతో మెట్ట భూములను సాగులోకి తీసుకురావాలన్నారు. వ్యవసాయంలో అంతర్భాగమైన ఉద్యాన, ప్రకృతి సాగు, పాడి, మత్స్య సంపదను గ్రామాల్లో అభివృద్ధి చేసే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రధానంగా ఎంపిడివోలు, ఏపీవోలు వారు పనిచేసే మండలాల్లోనే నివాసం ఉంటూ ఉద్యోగ విధులను పూర్తిస్థాయిలో నిర్వర్తించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను ప్రాధాన్యత మేరకు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ ఏడాది చివరి నాటికి 60 వేల ఎకరాల్లో ఉద్యాన మొక్కల పెంపకాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఉద్యాన శాఖ అధికారులు, ఏపీఎంఐపి, పీఆర్ అధికారుల సమన్వయంతో ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. అలాగే వచ్చే ఏడాదిలోపు లక్ష ఎకరాలను సాగుబడిలోకి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లాలో లేబర్ కంపోనెంట్ ను పెంచాలన్నారు. అవసరం ఉన్న ప్రాధాన్య పనులకు ఉపాధి కూలీలను సద్వినియోగం చేయాలన్నారు.ఉద్యాన పంటల సాగుకు పెంపొందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. అందుకోసం అనుబంధశాఖలన్నీ అభివృద్ధి కమిటీగా ఏర్పడి లక్ష్యాన్ని ఛేదించాలన్నారు. రానున్న మూడు నెలల్లో ఎంపిక చేసిన 100 గ్రామాల్లో మొత్తం పచ్చదనంతో నింపాలన్నారు. వ్యవసాయ సాగుతో పాటు 60% పైగా ఉద్యనసాగును, మిగిలిన సూక్ష్మ శాతాన్ని పశు సంపదతో పునరుజ్జీవ కల్పన సాధించాలన్నారు. సంవర్ధక వైపు మళ్లించేందుకు సుస్థిరమయిన వనరులను సమకూర్చేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు.వ్యవసాయశాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఎస్సి కార్పొరేషన్ సంస్థ మొదలైన అన్ని అనుబంధ శాఖలు వారి పరిధిలో నిర్వహించాల్సిన బాధ్యతలను సకాలంలో నిర్వహిస్తూ జిల్లాకు కేటాయించిన లక్ష్యం సాధనకు కృషి చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, రైతులను భాగస్వామ్యం చేసుకుంటూ గ్రామసభలు నిర్వహించాలన్నారు. అందులో రైతులు ఆసక్తి చూపే ఉద్యాన పంట రకాలు, ఎన్ని ఎకరాల్లో సాగు చేస్తున్నారు. అన్న వివరాలను సేకరించి జిల్లాలో ఉద్యాన సాగుబడికి పెంచాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి చేసే దిశగా.. ఆయా ప్రాంతాల్లో వనరుల ఆధారంగా ప్రకృతి వ్యవసాయం, అనుబంధ పంటల సాగుకు రైతులు మొగ్గు చూపేలా వారిలో అవగాహన పెంపొందించాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో సుస్థిర అభివృద్ధి సాధనకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో డ్వామా పిడి అదిశేషారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. ఏడుకొండలు, పీఆర్ ఎస్.ఈ. శ్రీనివాసులు రెడ్డి, ఉద్యాన శాఖ డిడి సుభాషిణి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి డా. శారదమ్మ డ్వామా ఎపిడీలు, ఏపివోలు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక విపత్తులపై మాక్ డ్రిల్ నిర్వహించండి

## మాక్ డ్రిల్ పై సమీక్షా సమావేశం నిర్వహించిన జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



నంద్యాల(విజయ సారథి):భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆకస్మిక విపత్తులపై నంద్యాల పట్టణంలో మాక్ డ్రిల్ నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాలు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలలో మాక్ డ్రిల్ నిర్వహణపై సంబంధించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, ఎస్పిలు మాట్లాడుతూ మాక్ డ్రిల్ అనేది ఉగ్రవాద దాడులు, ప్రకృతి వైపరీత్యాలు లేదా సామూహిక ప్రమాదాల వంటి సంక్షోభాలను ఎదుర్కోవడంతోపాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పించేందుకు ఉపయోగపడుతుందన్నారు. భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆకస్మిక విపత్తులపై నంద్యాల పట్టణంలో మాక్ డ్రిల్ నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమాయత్తం కావాలని సూచించారు. మాక్ డ్రిల్స్ నిర్వహణకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని డిఆర్ఓ రామునాయక్ ను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా వైద్య శాఖ వారిని 108 వాహనాలు, స్ట్రెచర్స్ అత్యవసర మెడికల్ అధికారులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. మాక్ డ్రిల్స్ విపత్తు నిర్వహణ ప్రమాదం సంభవించినప్పుడు ఏ రీతిలో అనుసరిస్తామో అదే రీతిలో నిర్వహించాలని అగ్నిమాపక సిబ్బంది ఆదేశించారు. విపత్తు ఎదుర్కొనే సమయంలో ప్రజలంతా ఒకే చోట గుమ్మికూడకుండా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలు పాఠశాలలు, కార్యాలయాలు, ఆసుపత్రులు, ప్రజా స్థలాల్లో నిర్వహించడం తద్వారా అందరూ విపత్తు సమయంలో సరైన చర్యలు తీసుకోగలరన్నారు.రామ్ నాథ్ థియేటర్ సర్కిల్ లో మాక్ డ్రిల్స్ నిర్వహణబుధవారం నంద్యాల పట్టణంలోని రామ్ నాథ్ సెంటర్ లో అనుకోని విపత్తులు సంభవించినప్పుడు ఎదుర్కొనేందుకు మరియు ప్రజల్లో అవగాహన తీసుకొచ్చేందుకు సంబంధిత శాఖలు మాక్ డ్రిల్స్ నిర్వహణ కార్యక్రమం సంబంధిత అధికారులు కన్నులకు కట్టినట్లుగా చూపించారు. మాక్ డ్రిల్ ద్వారా అత్యవసర పరిస్థితులను అనుకరించే సాంకేతిక శిక్షణా కార్యక్రమని ఈ తరహా మాక్ డ్రిల్స్ విపత్తులు లేదా అత్యవసర సంఘటనల సమయంలో సన్నద్ధతను పెంచడానికి ఉపకరిస్తుందన్నారు. భూకంపాలు, అగ్ని ప్రమాదాలు, వరదలు, ఉగ్రవాద దాడులు వంటి సంఘటనలను అనుకరిస్తూ, ప్రజలు, సంస్థలు, అధికారులు ఎలా స్పందించాలో అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమన్నారు. మాక్ డ్రిల్ నిర్వహణ వల్ల ప్రజల భద్రత, సన్నద్ధతను గణనీయంగా మెరుగు పడుతుందన్నారు. విపత్తు సమయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించి తద్వారా ప్రజలు గందరగోళానికి గురి కాకుండా త్వరగా స్పందించగలరన్నారు. మాక్ డ్రిల్ సమయంలో సురక్షిత ప్రాంతాలకు చేరడం, తలను కాపాడుకోవడం వంటి టెక్నిక్‌లను నేర్చుకోవచ్చన్నారు. ఈ డ్రిల్స్ ద్వారా అత్యవసర సేవలైన అగ్నిమాపక దళం, పోలీసులు, వైద్య బృందాల సమన్వయాన్ని మెరుగుపరుస్తాయి, ఇది వాస్తవ సంఘటనల్లో సమర్థవంతమైన రక్షణ చర్యలకు దోహదపడుతుందన్నారు. మాక్ డ్రిల్స్ ద్వారా భవిష్యత్తులో జరిగే నష్టాన్ని అరికట్టవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల ఏఎస్పీ మంద జవాలి అల్ఫోన్స్, డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్లు, పట్టణ తాసిల్దార్లు, సాయుధ బలగాలు తదితరులు పాల్గొన్నారు.




PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com